# ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

బుధవారం, సెప్టెంబరు 03, 2014
**WEDNESDAY, THE 3RD SEPTEMBER, 2014**

14వ శా.స. 2వ సమావేశం, వాల్యూం-3  నంబరు-6
**14TH L.A. II – SESSION, VOL—3 NO.-6**

శక సంవత్సరం-1936, భాద్ర-12
**12-Bhadra, 1936 – S.E.**

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు- 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS, NAMPALLY**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | డా. కోడెల శివప్రసాదరావు |
| ఉప సభాపతి | ః | శ్రీ మండలి బుద్ధప్రసాద్ |
| కార్యదర్శి(ఇంచార్జ్) | ః | శ్రీ కె.సత్యనారాయణ రావు |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎం. విజయరాజు |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీ పి.వి.సుబ్బారెడ్డి<br>శ్రీ కె.రాజకుమార్<br>శ్రీమతి  ఆర్.వనితారాణి<br>శ్రీ పి.నరసింహ<br>శ్రీ బి.కమలాకర్<br>డా. వై.కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె.వెంకటేశ్వరరావు<br>శ్రీ డి.జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి.ప్రభాకర్‌రావు |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ శ్రీనివాస్ అల్లాడి |

---

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

**(14వ శాసన సభ)**
(రెండవ సమావేశము : పన్నెండవ రోజు )

**బుధవారం, సెప్టెంబరు 03, 2014**
సభ ఉ. గం.09.00.లకు ప్రారంభమైనది
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

--------------

# విషయ సూచిక


| | | | పుట సంఖ్య |
|---|---|---|---|
| 1. | సభ సమావేశం (ఉ.గం.9.00.) | ... | 5 |
| 2. | వాయిదా తీర్మానం–తిరస్కృతి (ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తొలగింపుపై) | ... | 5 & 6 |
| 3. | నక్షత్రపు గుర్తు ప్రశ్నలు మరియు సమాధానాలు | ... | 6–40 |
| 4. | స్వల్ప వ్యవధి ప్రశ్నలు (SNQ's) | ... | 40–45 |
| 5. | ప్రభుత్వ తీర్మానాలు (ఆర్థిక కమిటీలు మరియు రైల్వే కమిటీల సభ్యుల నియామకంపై) | ... | 45&46 |
| 6. | సభా కార్యక్రమం | ... | 46–53 |
| 7. | సభాపతిచే ప్రకటనలు (ఆర్థిక కమిటీలు మరియు రైల్వే కమిటీల సభ్యుల నియామకంపై షెడ్యూల్ ప్రకటన) | ... | 53–55 |
| 8. | ఆర్థిక పద్దుల (డిమాండ్స్) ప్రతిపాదనలు | ... | 55& 56 |
| 9. | సభా కార్యక్రమం | ... | 56–59 |
| 10. | సభ వాయిదా | ... | 59 |

# ఆంధ్రప్రదేశ్ శాసన సభ

## 14వ శాసనసభ, 2వ సమావేశం

## బుధవారం, 03వ తేది సెప్టెంబరు, సం.2014.

* * *

**(సభ ఉదయం సమయం గం.09.00లకు సమావేశమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)**

* * *

మిస్టర్ స్పీకర్ః సభకు నమస్కారం. ఇప్పుడు మొదటగా వాయిదా తీర్మానాలను చదువుతాను.

## వాయిదా తీర్మానం

మిస్టర్ స్పీకర్ః రాష్ట్రంలోని అన్ని శాఖల్లో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని తొలగించడం గురించి, శ్రీ కె.శ్రీనివాసులు మరియు ఇతరులు ఇచ్చిన వాయిదా తీర్మానం – తిరస్కరించడమైనది.

శ్రీ జి. శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి)ః (మైకు లేకుండా) సార్, తిరస్కరించినా పరవాలేదు. కనీసం ఈవిషయమై ఒక స్టేట్‌మెంట్ కావాలి. ఒక అస్యూరెన్స్ ఇవ్వండి.

శ్రీ కె.శ్రీనివాసులు (కోడూరు)ః (మైకు లేకుండా) ఎందుకు తిరస్కరించారో చెప్పండి సార్.

మిస్టర్ స్పీకర్ః ఇలాంటి అంశాలు లేవనెత్తడానికి అనేక అవకాశాలు మీకు ఉన్నాయి. డిమాండ్స్‌పై మాట్లాడవచ్చు, అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడవచ్చు. ఆ అవకాశాలు ఉపయోగించుకోండి.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః(మైకు లేకుండా) సర్, కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ గురించి ఏమీ చెప్పకపోతే ఎలా సర్?

MR.SPEAKER: You can raise it in an appropriate time. The concerned Minister will answer you. You have three more days left.

శ్రీ జి. శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః (మైకు లేకుండా) సర్, ప్రతీ విషయానికి తమరు అప్రాప్రియేట్ టైమ్ అంటున్నారు. శాసనసభ సమావేశాలు ఇంకా మూడు రోజులే ఉన్నాయి సర్. ఏమైనా పొడిగిస్తారా?

మిస్టర్ స్పీకర్ః శ్రీకాంత్ రెడ్డి గారు, మీరు అప్రాప్రియేట్ టైమ్ గురించి మాట్లాడుతున్నారు. అప్రాప్రియేట్ టైమ్‌లో మీరు మాట్లాడుతున్నారు కదా, మీకు సమాధానాలు కూడా వస్తున్నాయి కదా. ఈ విషయం కూడా మీరు ఆలోచించాలి కదా. What more do you want? This is not a subject to be raised under Adjournment Motion. The notice for the same has already been disallowed. Please be seated.

**Now, Question No. 277(101) Minister for Social Welfare.**

ప్రశ్న నెం.277**(101)**

సర్వశ్రీ

**తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ), కె.ఎస్. జవహర్ (కొవ్వూరు), తలారి ఆదిత్య (సత్యవేడు), -ఎం.ఎల్.ఏ.లు**

అ) షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సంస్థ అనేక సంవత్సరాలుగా క్రియారహితంగా ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్.సి. యువత ఉన్నతి కోసం గత 5 సంవత్సరాల కాలానికి వ్యయం చేసిన మొత్తం వివరాలు?

ఇ) కార్పొరేషన్‌ను పటిష్టంగా నిర్వహించే విధంగా చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

శ్రీ జి.శ్రీకాంత్‌రెడ్డి (రాయచోటి)ః (మైకు లేకుండా) సర్, కానీ ఆ అప్రాప్రియేట్ టైమ్ మాకు సరిపోవడం లేదు కదా?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

MR. SPEAKER: Please be seated. Yes, Minister for Social Welfare.

**సాంఘిక సంక్షేమం మరియు సాధికారత, గిరిజన సంక్షేమం మరియు సాధికారత శాఖా మంత్రి శ్రీ రావెల కిశోర్‌బాబుః**

అ) ప్రశ్నకు సమాధానం – అవునండీ. షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలను, ఉపాధిని కల్పించే ఎస్సీ కార్పొరేషన్‌ను గత పది సంవత్సరాలుగా నిర్వీర్యం చేసిన మాట వాస్తవమే.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

(గౌరవ ప్రతిపక్ష నాయకులు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తమ నాయకుడికి మాట్లాడే అవకాశం ఇవ్వవలసిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ః మంత్రి గారు, మీరు ఒక్క నిముషం అగండి. జగన్ మోహన్ రెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, ముఖ్యంగా రెండు విషయాలు ఈ సభ నుండి మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. ఈ రెండు విషయాలపై చర్చించడానికి సమయాన్ని కేటాయించవలసిందిగా కోరుతున్నాను. 1. ఔట్‌సోర్సింగ్ విషయానికి సంబంధించి ఏదో ఒక సమయాన్ని కేటాయించాలి. 2. కొవ్వూరు మాజీ శాసన సభ్యుడు, శ్రీ రామారావు గారి మీద ఒక పక్క నిర్భయ అని, మరొక ప్రక్క రేప్ విక్టిమ్ కేసులు...

మిస్టర్ స్పీకర్ః జగన్‌మోహన్ రెడ్డి గారు... that not relevant here.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, ఇది వెరీ వెరీ ఇంపార్టెంట్. వీటిపై చర్చించడానికి సమయాన్ని ఖచ్చితంగా ఇవ్వాలి. (మైకు కట్ చేయబడింది )

మిస్టర్ స్పీకర్ః జగన్‌మోహన్ రెడ్డి గారు... please listen; you can mention the same in the Zero Hour. మీరు వాయిదా తీర్మానం గురించి మాట్లాడారు. కానీ, ఆ రెండో విషయం, that is irrelevant now. You can raise that issue during the discussion on Demands. Please. The adjournment motion has already been disallowed. అది కాకుండా రెండవది మీరు మాట్లాడడం కరెక్టు కాదు. You talk about the issue during the Zero Hour or else coming in some other form. జగన్ మోహన్ రెడ్డి గారు, మీరు అపోజిషన్ లీడర్. మీరు వాయిదా తీర్మానం గురించి చెప్పారు. That is O.K. Government will answer to that question, which you have raised during the appropriate time. You are not supposed to mention the second item now.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల): (మైకు లేకుండా) అధ్యక్షా, ఇది పబ్లిక్ ఇస్యూ అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్: ఇది పబ్లిక్ ఇస్యూ అయితే, there is time and place to mention it. Please, let the House transact its business.

(గౌరవ ప్రతిపక్ష నాయకులు తమకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు. అదే సమయంలో తమ నాయకునికి అవకాశమివ్వాలని కోరుతూ ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నుంచి లేచి నిలుచున్నారు.)

MR. SPEAKER: Yes. Jagan Mohan Reddy garu మాట్లాడండి. (తమ తమ స్థానాల్లో నిలబడిన ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) మీరు కూర్చోండి. మీ లీడర్ మాట్లాడుతున్నారు కదా. మీరు కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, ఇది పబ్లిక్ ఇస్యూ అధ్యక్షా. ఈరోజు పేపర్లోనే చూడడం జరిగింది. వచ్చిన వెంటనే నేను ఇక్కడకు తీసుకువచ్చాను. దీనికి ఏదో ఒక టైమ్ కేటాయించవలసిందిగా నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: అనేక అవకాశాలున్నాయి. You can talk the same during appropriate time.

Sri Y.S. Jagan Mohan Reddy (Pulivendula): Speaker sir, kindly allow some time for this.

MR. SPEAKER: Definitely, we will think of it. Yes. Minister for Social Welfare.

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు): అధ్యక్షా, మొదటి ప్రశ్నగా 'షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సంస్థ అనేక సంవత్సరాలుగా క్రియారహితంగా ఉన్న విషయం వాస్తవమేనా?' అని అడిగారు. అందుకు సమాధానం, అవును. ఈ ఎస్సీ కార్పొరేషన్ అనేది షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువకులకు ఉపాధిని కల్పించేందుకు, ఎస్సీల జీవన ప్రమాణాలను మెరుగుపరచేందుకు ఉద్దేశించినది. ఎస్సీ కార్పొరేషన్‌ను గత పది సంవత్సరాలుగా నిర్వీర్యం చేసిన మాట కూడా వాస్తవమే. ఎలా నిర్వీర్యం చేశారనే విషయం ఈ సభకు తమరి ద్వారా తెలియాల్సిన అవసరం కూడా ఉంది.

2008లో ఆనాటి ముఖ్యమంత్రిగారు ఎస్సీ కార్పొరేషన్‌కు సంబంధించి, 'ఇకనుంచి ఎస్సీ కార్పొరేషన్ అనేది ఒక ఫెసిలిటేటర్‌గా ఉంటుంది, కానీ లెండిగ్ సంస్థలా కాదు' అని ఒక మేజర్ పాలసీని తీసుకువచ్చారు. అప్పటినుండి ఈ ఎస్సీ కార్పొరేషన్ నిర్వీర్యం కావడం మొదలైంది. ఇది ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ రాజశేఖర రెడ్డి గారి పాలనాకాలంలో జరగడం చాలా దురదృష్టకరం. ఎస్సీలకు ఊతమివ్వాలనీ, ఉపాధి కల్పించాలనీ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలనీ, వారిలో ఉన్నటువంటి వెనుకబాటుతనం తీసివేయాలనీ, వారిని కూడా మిగతా సామాజిక వర్గాలతోపాటు, సామాజికంగా అభివృద్ధి పరచడానికి, 1975లో ఏర్పాటు చేయబడినటువంటి ఈ సంస్థను, 2008 నుంచి నిర్వీర్యం చేస్తూ, నేటికి ఎస్సీ కార్పొరేషన్‌ను మూసివేసే పరిస్థితికి గత ప్రభుత్వం తీసుకువచ్చింది. అప్పట్లో ల్యాండ్ పర్చేజింగ్ స్కీమ్ ఉండేది. ఆ స్కీమ్‌ను కూడా నిర్వీర్యం చేశారు. షెడ్యూల్డ్ క్యాస్ట్ ఫైనాన్స్ కార్పొరేషన్ కేంద్రంలో ఉండేది. నేషనల్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుండి సఫాయి కర్మాచారి లోన్లు వచ్చేవి. అవి కూడా వద్దని చెప్పడం వల్ల, 1,25,000 మంది నిరుద్యోగులకు ఉపాధి లేకుండా పోయింది. అంతేకాకుండా 2008లో ఎస్సీలకు, దళితులకు వ్యతిరేకంగా మరో దుర్మార్గం ఒకటి జరిగింది. అప్పటిదాకా ఎస్సీ కార్పొరేషన్‌లో ఉన్న ఇంజనీరింగ్ డిపార్టుమెంటును తీసేసి ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్‌కు ఇచ్చారు. ఆవిధంగా కూడా ఎస్సీ కార్పొరేషన్‌ను దుర్మార్గంగా, దారుణంగా నిర్వీర్యం చేయడం ద్వారా ఎస్సీలకు, దళితులకు వ్యతిరేకంగా ఒక కుట్ర జరిగినట్లైంది.

MR.SPEAKER: Minister garu, confine yourself to the question.

శ్రీ రావెల కిశోర్‌బాబు (ప్రత్తిపాడు)ః అలాగే అధ్యక్షా. కానీ, జరిగిన వాస్తవాలను చెప్పాలి. గతంలో ఎస్సీ కార్పొరేషన్‌ను ఏవిధంగా నిర్వీర్యం చేశారో తెలుసుకుంటే గానీ, మరలా ఈ ఎస్సీ కార్పొరేషన్‌ను ఏవిధంగా గాడిలో పెట్టొచ్చు?, ఏవిధంగా ముందుకు వెళ్ళొచ్చు, ఏవిధంగా ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం చేయొచ్చు అని సభ్యులకు తెలియజేయడానికే ఈ విషయాలన్నీ మళ్ళీ చెప్పవలసిన అవసరముంది. అంతేకాదు, ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం చేయడానికి కృషి చేయాలని మా నాయకుడు, గౌరవ ముఖ్యమంత్రి గారు మమ్మల్ని ఆదేశించారు. గతంలో షాప్పింగ్ కాంప్లెక్స్‌లు, ఇరిగేషన్ స్కీమ్స్-బోర్‌వెల్స్ వంటివి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఇచ్చేవారు. అవి కూడా ఆపేశారు. ఈవిధంగా, ఒక పద్ధతి ప్రకారం, కుట్రపూరితంగా, దుర్మార్గంగా, దళితులకు వ్యతిరేకంగా, గత ప్రభుత్వాలు, ముఖ్యంగా శ్రీ రాజశేఖర రెడ్డిగారు ఉన్నప్పుడు ఎస్సీ కార్పొరేషన్‌ను ఆల్‌మోస్ట్ చంపేశారు.

...

ఈ విషయాలన్నీ వారికి (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభులనుద్దేశించి) తెలుసు. వారి అంతరాత్మకు, మనస్సాక్షికి తెలుసు, గుండె మీద చేయి వేసుకొని చెప్పమనండి. నేను చెప్పిన విషయాలు వాస్తవమా? కాదా? గత ప్రభుత్వాలు మరీ ముఖ్యంగా శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

గారు ఎస్సీ కార్పొరేషన్‌ను నిర్వీర్యం చేసి కుట్రపూరితంగా దళితులకు అన్యాయం చేశారా, లేదా వారినే చెప్పమనండి.

**రెండవ ప్రశ్న (ఆ)కు సమాధానం** – గత ఐదు సంవత్సరాలలో 95,677 మంది ఎస్.సి. లబ్ధిదారులకు సాయమందించడానికి మొత్తం 445.91కోట్ల రూపాయలను వ్యయం చేయడమయింది. (వివరాలను జతపరిచిన అనుబంధంలో ఇవ్వడమయింది.)

## శాసనసభ ప్రశ్న నెం.277కి అనుబంధం

బి) రాష్ట్రంలో నిరుద్యోగ ఎస్.సి. యువత ఉన్నతి కోసం గత ఐదు సంవత్సరాల కాలానికి వ్యయం చేసిన మొత్తాల వివరాలు:

| వరుస సంఖ్య | సంవత్సరం | సాధించినది | |
|---|---|---|---|
| | | లబ్ధిదారుల సంఖ్య | వ్యయం చేసిన మొత్తం (రూ. కోట్లలో) |
| 1. | 2009-10 | 18,248 | 66.26 |
| 2. | 2010-11 | 17,735 | 66.79 |
| 3. | 2011-12 | 25,132 | 113.54 |
| 4. | 2012-13 | 30,875 | 179.60 |
| 5. | 2013-14 | 3,687 | 19.72 |
| | **మొత్తం** | **95,677** | **445.91** |

సి) కార్పొరేషన్‌ను పటిష్టంగా నిర్వహించే విధంగా చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు.

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ నిర్వహణను మెరుగు పరచడానికి కింద తెలిపిన విధంగా ప్రభుత్వం ఇటీవల వరుస చర్యలు తీసుకున్నది.

1. **నిధుల కేటాయింపు:** 2014-15 కాలానికి రూ. 522.50 కోట్ల బడ్జెట్ అంచనాలను ప్రతిపాదించడమయింది. ఇది ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్‌కు గత కేటాయింపుల కంటే అధికంగా ఉన్నది.

...2.,

2. **తలసరి పెట్టుబడిలో పెరుగుదల :** 2014-15 కాలంలో రూ. 83,000/- తలసరి పెట్టుబడిలో, స్వయం ఉపాధి పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం ప్రతిపాదిస్తున్నది. ఇది, గతంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సహకార ఆర్థిక సంస్థ లిమిటెడ్ సమకూర్చిన తలసరి సహాయం కంటే అధికంగా ఉన్నది.

3. **సబ్సిడీల పెరుగుదల :** లబ్ధిదారులపై రుణభారం తగ్గించే క్రమంలో, స్వయం ఉపాధి పథకాలకు, యూనిట్ వ్యయంలో 60 శాతం మేరకు, రూ. 1.00 లక్షకు పరిమితం చేసి, ఆర్థిక ఆలంబన పథకాల కోసం ప్రభుత్వం సబ్సిడీ భాగాన్ని పెంచింది.

4. **భూమి కొనుగోలు పథకం కింద సబ్సిడీ & యూనిట్ వ్యయంలో పెంపు :** ఎస్.సి. లబ్ధిదారుల కోసం, భూమి కొనుగోలు పథకం కింద సబ్సిడీని 75 శాతానికి పెంచడమయింది. (రూ. 2.00 లక్షలకు పరిమితం చేయడమయింది.) యూనిట్ వ్యయాన్ని రూ. 1.00 లక్ష నుండి, గరిష్ట పరిమితి 5.00 లక్షలకు పెంచడమయింది.

5. **లబ్ధిదారుల పర్యవేక్షణ & నిర్వహణ విధానం ఆన్‌లైన్ ద్వారా అమలు :** ఆర్థిక ఆలంబన పథకాల అమలులో, ప్రణాళిక, పర్యవేక్షణ & సేవలను అందించే క్రమంలో, "లబ్ధిదారుల పర్యవేక్షణ & నిర్వహణ విధానం" ఆన్‌లైన్ ద్వారా అమలు (ఓ.బి.ఎం.ఎం.ఎస్) సాఫ్ట్‌వేర్ ప్యాకేజీని కార్పొరేషన్ అభివృద్ధి చేసింది. పథకాల అమలులో, పారదర్శకత, జవాబుదారీతనం, నకిలీలను తొలగించి, జాప్యాన్ని తగ్గించడానికి ఈ ఆన్‌లైన్ ప్యాకేజీ వీలు కల్పిస్తుంది. 2014-15 కాలంలో ఈ ఓ.బి.ఎం.ఎం.ఎస్ ప్యాకేజీని కూడా అన్ని జిల్లాలకు విస్తరింపచేయడమవుతుంది.

మొత్తం లబ్ధిదారుల సంఖ్య 3,687మంది. ఒక పద్ధతి ప్రకారం, కుట్రపూరితంగా, దుర్మార్గంగా, దళిత నిరుద్యోగులకు, దళిత సంక్షేమానికి వ్యతిరేకంగా ఎస్సీ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేశారు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

1975లో ఏర్పడిన తరవాత ఈ సంస్థకు గతంలో ఏ ప్రభుత్వమూ కేటాయించకపోయినా రూ.522 కోట్లు కేవలం ఎస్సీ కార్పోరేషన్‌కు పెద్దఎత్తున గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్ర బాబు నాయుడు గారు కేటాయించారు. ఇది మా ప్రభుత్వం తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయం. ఇది చరిత్రలో నిలిచిపోతుంది. ఉపాధి, ఉద్యోగం, జీవన ప్రమాణాలు పెంపొందించడానికి రూ.522 కోట్లు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా రూ.420 కోట్లు లోన్స్ ద్వారా మొత్తం రూ.1,150 కోట్లు ఖర్చు పెట్టి సుమారు 1,25,000 మంది లబ్ధి చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కొత్త పథకాలు, కొత్త పాలసీలు, నూతన విధానాలతో దళితుల సంక్షేమానికి కృషి చేస్తాం. మా ప్రభుత్వం దళితుల అభివృద్ధికి, సంక్షేమానికి కట్టుబడి ఉంది.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ): అధ్యక్షా, సభకు నమస్కారం. షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సంస్థ అనేక సంవత్సరాలుగా క్రియారహితంగా ఉన్న విషయం వాస్తవమేనా, అంటే మంత్రి గారు అంగీకరించారు. చాలా సంతోషం. ఈ సంస్థను 1974వ సంవత్సరంలో ఏర్పాటు చేసినపుడు దీని రెండు, మూడు ఉద్దేశాలు తెలుసుకోవాలి. ఇప్పుడున్న రాష్ట్రంలో ఎస్సీలు ఎంత మంది ఉన్నారు, జనాభాలో వారి శాతమెంతో తెలుసుకుంటే వారికి ఏ రకమైన నష్టం జరిగిందో తెలుస్తుంది. 2001 జనాభా ప్రకారం 74లక్షల కుటుంబాలు ఉంటే ఇప్పుడు 84లక్షలకు పెరిగింది. 1974లో దీనిని ఏర్పాటు చేసినపుడు agricultural and allied activities ఎస్సీల అసైన్డ్ భూములకు పంపుసెట్లు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడం ద్వారా, small scale industries, cottage industries, self employment, wage employment, trade or any other business activity.. సృష్టించడానికి ఈ సంస్థను ఏర్పాటు చేశారు. దీనిని నిర్వీర్యం చేయడంలో ముఖ్య భూమిక ఏమంటే ఎస్సీల దృష్టి మరల్చే విధానం. మాకు మేలు చేస్తున్నారనే ప్రక్రియ మీద 2009వ సంవత్సరం, ఫిబ్రవరి నెలలో అప్పటివరకూ రుణాలు తీసుకున్న ఎస్సీ, ఎస్టీల రుణాలన్నిటినీ రద్దు చేశామని, 2009వ సంవత్సరంలో లక్ష రూపాయల లోపు తీసుకున్న లోనులను ఎన్ఎస్ఎఫ్‌డిసి పథకంపై మార్జిన్ మనీ కోసం 29.02.2008వ తేదీన రూ.680 కోట్లను రద్దు చేశామన్నారు. ఇక దళితులు మాట్లాడటానికి అవకాశం లేకుండా చేసి, ఒకవేళ అడిగితే రుణాలు రద్దు చేశామని చెప్పవచ్చని, తరువాత సంవత్సరాల్లో ఏ ఒక్క సంవత్సరం కూడా కేటాయింపులు జరపకపోగా, ఎన్ఎస్ఎఫ్‌డిసి నుంచి లోను అనే విషయాన్ని

దళితుల దృష్టి నుంచి మళ్లించి, తిరిగి ఇది మాకు అవసరం లేదని దానిని తిరిగి బ్యాంకులతో ములాకత్ చేసి, బ్యాంకుల ద్వారా మీరు అభివృద్ధి చెందండని ఎస్సీ, ఎస్టీల కోసం ఈ రకమైన ఆలోచన చేయడం చాలా దుర్మార్గం. దళితుల దృష్టిని మళ్లించారు. ఏమంటే రూ.680 కోట్లును రద్దు చేశామని అంటారు. దీని ద్వారా ఎవరు లబ్ది పొందారు? బినామీలు, కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రి శ్రీశంకరరావు. తర్వాత ఇచ్చిన లోనులు అన్నీ కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, బినామీ పేర్ల మీద తీసుకున్నారని విజిలెన్స్ విచారణలో బహిర్గతమైన మాట వాస్తవం కాదా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. భూమి కొనుగోలు పథకం గురించి ఆయనే చెప్పారు. ఈ భూమి కొనుగోలు పథకాన్ని చాలా సదుద్దేశంతో...

MR.SPEAKER: Please put your question.

భూమి కొనుగోలు పథకంలో లబ్దిదారులు ఎంతమంది? అదేవిధంగా గతంలో పౌల్ట్రీ కాంప్లెక్స్ ఇచ్చారు. ఇచ్చిన వాళ్లు సక్రమంగా నిర్వహించడానికి అవకాశం ఇవ్వకపోగా, తీసుకున్న ల్యాండ్స్ అన్నీ కూడా మళ్లీ ఎస్సీ కార్పోరేషన్‌కు ప్రభుత్వం ఇచ్చిందని తిరిగి ఆ ల్యాండ్స్ అన్నింటినీ తీసుకున్నారు. నిరుద్యోగుల కోసం ఏర్పాటు చేసిన మార్జిన్ మనీ, సబ్సిడీ స్కీంలను బ్యాంకు ఒప్పుకుంటే, అనుమతి పత్రం ఇస్తే లోన్ ఇస్తామన్నారు. షెడ్యూల్డ్ కులాలకు, తెగలకు బ్యాంకులు లెటర్స్ ఎక్కడిస్తాయి. మా దగ్గర ఒక రిపోర్టు ఉంది. బ్యాంకులు, ప్రభుత్వం కలిసి సమన్వయంతో వ్యవహరిస్తేనే అభ్యర్థుల అర్హుల ఎంపిక సులువవుతుంది. బ్యాంకులు తమ సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవల్సిన అవసరముందని బ్యాంకు అధికారులు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగులు బ్యాంకుల చుట్టూ తిరగడానికి సగం సమయం అయిపోతుంది.

MR.SPEAKER: You have already taken more time. Please be seated.

శ్రీ తెనాలి శ్రావణ్‌కుమార్ (తాడికొండ): అధ్యక్షా, పావలా వడ్డీ పథకం చాలా మోసపూరితమైంది. తీసుకున్న రుణాలకు పావలా వడ్డీ బ్యాంకులకు కట్టండని చెప్పారు. దీని ఉద్దేశం దృష్టి మరల్చడం మాత్రమే. రూ.10 లక్షలు బ్యాంకు నుంచి తీసుకుని బయటకు వచ్చినపుడు కొన్ని పది రూపాయల నోట్లు వేసి దృష్టి మరల్చి రూ.10 లక్షలు కాజేసే దొంగలుంటారు. మహిళలకు కూడా 5వ తేదీన కట్టాలని ఆ విధంగా కడితేనే ఈ పథకం వర్తిస్తుందని, దాన్ని ఒక రూపాయి, రూపాయిన్నర, రెండు రూపాయల వడ్డీ చేశారు. భూమి కొనుగోలు పథకం క్రింద ఎంత మందికి ఇచ్చారు? ఎంతమందికి పౌల్ట్రీ కాంప్లెక్స్ ఇచ్చారు? నా నియోజకవర్గంలో దోకిపర్రు గ్రామంలో పౌల్ట్రీ కాంప్లెక్స్‌కు భూమి ఇచ్చి ఆ భూమి ప్రభుత్వానిదని తిరిగి తీసుకున్నారు. ఈ విధంగా ఎస్సీ కార్పోరేషన్‌ను నిర్వీర్యం చేసిన ఘనత శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారికే చెందుతుంది. ఎన్ఎస్ఎఫ్‌డిసి లోన్స్ ఈ రోజుకు రాని మాట వాస్తవమా? దానికి కారకులు ఎవరు? ఉత్తరం రాసి లోన్లు రాకుండా తిరిగి డబ్బు చెల్లించకుండా ఎవరు చేశారనేది నేను అడుగుతున్నాను.

శ్రీ కె.శ్రీనివాసులు (కోడూరు)ః అధ్యక్షా, ధన్యవాదాలు. గౌరవ మంత్రివర్యులు శ్రీ రావెల కిశోర్ బాబు శాసనసభ మొదలైనప్పటి నుంచి శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారిని విమర్శించడం తప్ప, శాసనసభకు చెప్పవలసిన వాస్తవాలను, ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం తరఫున ఏమి చేయబో తున్నారో తెలియచేయవలసిన విషయం మంత్రి గారు మరచిపోయారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

దాదాపు కోటి మంది ప్రజలకు ఎస్సీ కార్పొరేషన్ ఉపయోగపడుతుంది. 2013-14, 2014-15 సంవత్సరాలలో రాష్ట్రంలో సబ్సిడీ ఎవరికీ ఇవ్వలేదు. ఎస్సీ కార్పోరేషన్ ఎండీ నుంచి రిపోర్ట్ తెప్పించుకొని దానిపై మాట్లాడండి, ఆదేశాలిస్తే ఎస్సీ, ఎస్టీలకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ వివరాలు తెలపకుండా చర్చను ప్రక్కదారి పట్టిస్తే మంచిది కాదు.

MR.SPEAKER: Please be seated.

...

శ్రీ కె.శ్రీనివాసులు (కోడూరు)ః అధ్యక్షా , రెండవ ప్రశ్న, let me complete. అధ్యక్షా, నన్ను పూర్తి చెయ్యనివ్వండి. అధ్యక్షా, రెండోదేమంటే రాష్ట్రంలోని చాలా మంది దళితులు రుణాలు తీసుకోవడంలో బ్యాంకు లింకేజి వుండడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల అధ్యక్షా, నేను మీ ద్వారా గవర్నమెంటును కోరేదేమంటే ఎస్సీ కార్పోరేషన్ రుణాల మంజూరు విషయంలో దయచేసి బ్యాంకు లింకేజిని తొలగించాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. దాని స్థానంలో డైరెక్ట్ రుణాలిప్పించే ఏర్పాటు చేయాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. 1977లో ఈ ఎస్సీ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేసినప్పట్నుంచి ఎంతో మంది దళితులు రుణాలు తీసుకొని బాగా డెవలప్ అయ్యారు. కాని గత 15/20 సంవత్సరాల నుంచి చూస్తే కేవలం ఎస్సీల పేరు మీద లోన్స్ వుంటాయి కాని వాటిని వాస్తవంగా చూస్తే వేరే కులస్తులు, ఫార్వర్డ్ కులస్తులు తీసుకుంటున్నారు. ఆ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. (మైకు ఆగిపోయింది)

శ్రీ కె.ఎస్.జవహర్ (కొవ్వూరు)ః నమస్కారం అధ్యక్షా. ఎస్సీ కార్పోరేషన్ రుణాల విషయంలో జరిగిన అక్రమాలకు సంబంధించి గతంలో కొన్ని ప్రాక్టికల్‌గా జరిగినవి వున్నాయి. ముందడుగు పథకం ద్వారా కృష్ణాజిల్లాలో కొంతమంది ఎస్సీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడం జరిగింది. అలాంటి పరిస్థితినే తిరిగి ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకొచ్చే అవకాశం వుందా లేదా అన్నది నా మొదటి ప్రశ్న. బ్యాంకులు గ్యారంటీలు అడగడం వల్ల ఎస్సీ యువత అలాంటి గ్యారంటీలు చూపించలేక లోన్స్ తీసుకోలేని పరిస్థితులున్నాయి. వీళ్ల సర్టిఫికెట్లు చూసో లేక కుటుంబపరమైన హామీల ద్వారానో వాళ్లకు లోన్ మంజూరు చేస్తే

బాగుంటుందని, తద్వారా ఎస్సీ ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించే ఒక మంచి వాతావరణాన్ని తప్పకుండా కల్పించవలసిందిగా నేను మీ ద్వారా మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

(వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ కె.శ్రీనివాసులు (కోడూరు) తమ స్థానం వద్ద నిలబడి తమకు మాట్లాడడానికి అవకాశం కల్పించాలని కోరసాగారు )

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు పేదరికంలేని సమాజాన్ని నిర్మించుకోవాలని ఆదేశించడంతో పాటు స్పష్టమైన యాక్షన్ ప్లాన్ మరియు మార్గ నిర్దేశనం చేయడం జరిగింది. మనం ఏవైతే అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామో వాటి ఫలాలు, ఫలితాలు అందరికీ దక్కాలని రెండవ సూచన చేయడం జరిగింది. వారి ఆదేశాల మేరకు ఆల్మోస్ట్ చనిపోయిన ఈ ఎస్సీ కార్పోరేషన్‌కు పెద్దయెత్తున జవజీవాలు పోసి పునరుజ్జీవింప చేయడం జరుగుతుంది. సహజంగా మనం ఒక కుక్కను చంపాలనుకుంటే దానికి పిచ్చి కుక్క అనే బ్రాండ్ వేసి చంపేస్తాం. ఆ విధంగా గత ప్రభుత్వాలు ఎస్సీ కార్పోరేషన్‌ని నిర్వీర్యం చేసి దానిని ఎత్తివేయటానికి ప్రయత్నాలు చేయడం జరిగింది. అలాంటి ఎస్సీ కార్పోరేషన్‌ను ఇవ్వాళ మా ప్రభుత్వం వచ్చిన తరువాత .........

(వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ కె.శ్రీనివాసులు (కోడూరు) మరియు శ్రీ కె.నారాయణ స్వామి (గంగాధరనెల్లూరు) గారలచే అభ్యంతరాలు)

MR. SPEAKER: No interruptions please. Minister garu, please continue.

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, ఒక మంచి పని చేస్తుంటే దయచేసి సహకరించండి... అభినందించండి.... ప్రభుత్వం దళితుల కోసం కొన్ని మంచి పనులు చేయాలనుకున్నప్పుడు, కొన్ని విప్లవాత్మకమైన నిర్ణయాలు తీసుకున్నప్పుడు విపక్షంలో వున్న దళిత శాసనసభ్యులకు నేను విజ్ఞప్తి చేస్తున్నదేమంటే దయచేసి సహకరించండి..... అభినందించడం నేర్చుకోండి...

(వైఎస్సార్సీపీ సభ్యులు శ్రీ కె.శ్రీనివాసులు (కోడూరు) మరియు శ్రీ కె.నారాయణ స్వామి (గంగాధర నెల్లూరు) గారలచే అభ్యంతరాలు)

MR. SPEAKER: No cross talkings please.

శ్రీ రావెల కిశోర్ బాబు (ప్రత్తిపాడు)ః అధ్యక్షా, దళిత్ బిలియనీర్స్ అని ఒక పుస్తకం వుంది. అవకాశాలిస్తే దళితులు కూడా కోటీశ్వరులవుతారు. ఇలాంటి కాన్సెప్ట్ తీసుకొని దళితులను కోటీశ్వరులను చేయడానికి ఈ సంవత్సరం ఎస్సీ కార్పోరేషన్‌లోని అన్ని స్కీములనూ రివైవ్ చేసి రూ.1152కోట్లతో ఎస్సీ కార్పోరేషన్ ద్వారా పథకాలను అమలు చేయడానికి ప్రణాళికలు వేస్తున్నాము. అందులో భాగంగా Central Food Training Research Institute, Central Institute of Tool Design, Indian Institute Of Packaging, Micro Small Medium Enterprises Development Institute, National Small Industries Corporation, Central Institute of Plastic Engineering and Technology, Agricultural Products Export Development Authority, Marine Products Export Development Authority, National Institute of Micro, Small and Medium Enterprises Organisation, National Academy of Construction. ఈ పది ఆర్గనైజేషన్స్‌ని ఇన్వాల్వ్ చేసి దళితుల్లో వున్న టాలెంట్స్‌ని, వారి నైపుణ్యాన్ని వెలికితీసి, వారిలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి, వారికి తగిన ట్రెయినింగ్ ఇచ్చి, ప్రోత్సాహకాలిచ్చి, లోన్లిచ్చి వాళ్లను కోటీశ్వరులను చేయాలని, అందులో భాగంగా ఒక లక్షా యాభై వేల మంది ఎస్సీ లబ్దిదారులను టార్గెట్‌గా నిర్ణయిచడం జరిగింది.

ఎస్సీ కార్పోరేషన్‌ను పెద్దయెత్తున పునరుజ్జీవింపచేసి దళితులకు అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తాము అధ్యక్షా, ధన్యవాదాలు.

**MR. SPEAKER: Okay. Question Nos. 176 (102) and 40 (103), the Minister is granted Leave of Absence. (appended to the proceedings)**

**Now, question No. 147, Minister for Irrigation:**

ప్రశ్న నెం.**147 (104)**

**సర్వశ్రీ జ్యోతుల నెహ్రూ, (జగ్గంపేట)**
**బూడి ముత్యాల నాయుడు (మాడుగుల)**
**దాడి శెట్టి రాజా (తుని)**
**వరుపుల సుబ్బా రావు (ప్రత్తిపాడు)**
**ఎమ్ఎల్ఏలు**

గౌరవనీయులైన సాగు నీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియజేస్తారాః

అ. పోలవరం ప్రాజెక్టు ప్రస్తుతం ఏ దశలో ఉంది? ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేయడమవుతుంది?

ఆ. ఈ విషయంలో ప్రభుత్వం చేపట్టే పునరావాస కల్పన చర్యల స్థితి ఏమిటి?

<u>సాగు నీటి శాఖ మంత్రి ( దేవినేని ఉమా మహేశ్వర రావు (మైలవరం):</u>

అ. పోలవరం ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి 2014 జూలై చివరి వరకు రూ.5222.33 కోట్ల ఖర్చుతో దాదాపు 30 శాతం పనులు పూర్తి అయ్యాయి. 2018, జూన్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

ఆ. ముంపు క్రిందకు వచ్చే 222 రెవిన్యూ గ్రామాలకు గాను ఇప్పటి వరకు 6 గ్రామాలకు పునరావాస కల్పనను పూర్తి చేయడమయింది. ఆమోదించిన ఆర్ అండ్ ఆర్ ప్రణాళిక ప్రకారం పునరావాస, పునఃస్థాపన కల్పన ప్రక్రియ కొనసాగుతున్నది.

శ్రీ జ్యోతుల నెహ్రు (జగ్గంపేట): అధ్యక్షా, గౌరవ మంత్రి వర్యులు మేమడిగిన ప్రశ్నలకు సమాధానంగా పోలవరం పాజెక్టు పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రాజెక్టు అతి ప్రాధాన్యత సంతరించుకున్నది. దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి గారు ఒక మంచి ఆశయంతో బహుళార్ధ సాధక ప్రాజెక్టుగా దీనిని తీసుకోవడం జరిగింది. ఇది మన రాష్ట్రానికి మాత్రమే ఉపయోగపడడం కాకుండా ఇతర రాష్ట్రాలలోని నదుల అనుసంధానానికి ఒక సూచికగా కూడా దీనిని గుర్తించవలసి వుంటుంది. అయితే మన అదృష్టం కొద్దీ దీనిని ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ చట్టంలో జాతీయ ప్రాజెక్టుగా తీసుకోవడం జరిగింది. ఆ సందర్భంగా కేంద్రంలో ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఏ మేరకు నిధులు కేటాయించడం జరిగింది? ఆ మేరకు మన ప్రభుత్వం కేంద్రం నుండి ఏ విధంగా నిధులు తీసుకురావడం జరుగుతుంది? అందుకు మనం ఏ విధమైన ప్రయత్నాలు చేయడం జరుగుతుంది? మీరిచ్చిన సమాధానంలో రాష్ట్ర ప్రభుత్వం దీని కొరకు ఈ జూలై నాటికి దాదాపు ఐదు వేల కోట్ల పైచిలుకు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుకున్న ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించిన నేపధ్యంలో దానికి సంబంధించిన నిధులు పూర్తి స్థాయిలో కేంద్రం నుంచి తీసుకురావడానికి మీరు చేస్తున్న ప్రయత్నాలేమిటో చెప్పాలని కోరుతున్నాను. ముఖ్యంగా కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చే లోపు ఈ మధ్య కాలంలో జరుగుతున్న పనుల పురోగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం తన నిధులను కేటాయించే అవకాశముందా తెలియజెయ్యాలని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూర్): స్పీకర్ సర్, రాష్ట్ర విభజన తరువాత ఈ ప్రాజెక్టు అత్యంత ప్రాముఖ్యమైనది. ఇది మన రాష్ట్రానికి ఒక జీవ నాడి వంటిది. మంత్రి గారు ఈ ప్రాజెక్టు కోసం దాదాపు ఐదువేల కోట్ల పై చిలుకు ఖర్చు పెట్టామని చెప్పారు. బహుశా కాలవల కోసం ఎక్కువ ఖర్చు పెట్టి వుంటారు. అసలు ప్రాజెక్టు పనుల నిమిత్తం ఎంత ఖర్చు పెట్టడం జరిగింది? 2018 జూన్ నాటికి ఈ ప్రాజెక్టును పూర్తి చెయ్యాలని ప్రభుత్వ లక్ష్యం. కాని అధ్యక్షా, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు 222 గ్రామాలలో అమలు చెయ్యాల్సి వుండగా ఇప్పటివరకు కేవలం ఆరు గ్రామాలలోనే అమలు చేయడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టును 2018 జూన్ నాటికి పూర్తి చేసే అవకాశం ఏ విధంగా వుంటుందో ఒకసారి ఆలోచించాల్సిన అవసరముంది. నేను మంత్రి గారిని కోరేదేమంటే గిరిజన గ్రామాల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలకు సంబంధించి మనం ఈ సభ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి కూడా అభినందనలు చెప్పాల్సిన అవసరముంది. ఎందుకంటే ముంపుకు గురయ్యే గ్రామాలు గతంలో మూడు వుంటే కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏడు మండలాలను కూడా మన రాష్ట్రంలో అంతర్భాగం చేయడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీకి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా ప్రత్యేకంగా నిర్దిష్ట ప్రణాళిక తీసుకుంటుందా తెలియజెయ్యాలని నేను ఈ సందర్భంగా మంత్రి గారిని కోరుతున్నాను.

...

రెండోవది, మంత్రిగారిని కోరేదేమంటే, అత్యంత ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టు కాబట్టి ఒక చీఫ్ ఇంజనీర్‌ను ప్రత్యేకంగా నియమించాలి. అలా కాకుండా మరొక చీఫ్ ఇంజనీర్‌కు అదనపు బాధ్యతలు పెడితే పనిలో ప్రగతి సాధించడానికి కష్టం కాబట్టి ప్రత్యేకంగా చీఫ్ ఇంజనీర్‌ను ఈ ప్రాజెక్టుకు నియమించాలి. నాకున్న సమాచారం ప్రకారం ఆ ప్రాజెక్ట్ నిర్వాసిత ప్రాంతంలోని గిరిజనులకు పునరావాసంలో భూమిని కేటాయించినా మొదటి నుంచి సాగుచేసిన ఆ భూమిని వదులుకోలేక మరలా వెనక్కి వస్తున్నారని తెలిసింది. కాబట్టి ప్రభుత్వం ఆ ప్రాంతంలో అనగా తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో భూలభ్యత ఉంటే గిరిజనులకు అక్కడే పునరావాసం కల్పించి వారికి ఇళ్లు నిర్మించి వారు వ్యవసాయం చేసుకోవడానికి భూమిని కేటాయించేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలి. కాబట్టి ఈ ప్రాజెక్టును నిర్దేశిత లక్ష్యాల మేరకు పూర్తి చేసేందుకు ఏ విధమైన కార్యాచరణ ప్రణాళిక చేపడతారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు): అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు జాతీయ హోదా కల్పించబడిన ప్రాజెక్టు. దాని వలన 64లక్షల ఎకరాలకు సాగునీరు కల్పించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో 24లక్షల ఎకరాలకు సాగునీరు వచ్చే ప్రాజెక్టు. రాష్ట్ర పునర్విభజన తరవాత పోలవరం ముంపు ప్రాంతంలో 7మండలాలను ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఆ మండలాలే కాకుండా భద్రాచలం రెవిన్యూ డివిజన్‌లోని మొత్తం మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడానికి అవకాశముందా? అదే విధంగా పునరావాసం కల్పించవలసిన ప్రజలందరూ తమకు ఫలానా

ప్రాంతంలోనే మాకు సాగుభూమి లేదా ఇంటి స్థలం కేటాయించాలని గతంలో అడిగారా? అటువంటి ఆలోచన చేసి వారు కోరుకుంటున్న ప్రాంతంలో వారికి ఇళ్లు కేటాయించి పునరావాస ప్యాకేజీ ప్రకారం సదుపాయాలు కలుగజేసేందుకు ప్రభుత్వపరంగా ఏమి ఆలోచన ఉందో చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి రూరల్): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌కు అత్యంత ప్రాధాన్యత కలిగిన పోలవరం ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా చేపట్టినపుడు ఆప్రాజెక్టుకు ఉన్న భూసమస్యలన్నీ పరిష్కారం చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందా? లేదా? గతంలో అవిభక్త ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభంలో భద్రాచలం రెవిన్యూ డివిజన్ మొత్తం సీమాంధ్ర ప్రాంతంలో ఉన్నా, ఆంధ్రప్రదేశ్‌కు బదలాయించకుండా కేవలం ఆ బిల్లులో మాత్రం తెలంగాణకు కేటాయించినందుకు తరవాత ఆర్డినెన్స్ జారీచేయవలసిన పరిస్థితి వచ్చింది. కానీ ప్రస్తుత ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ గానీ, భూమికి భూమి పథకం కానీ అవసరమైన కొన్ని మండలాలు మన రాష్ట్రంలో చేర్చలేదు. ఆర్డినెన్స్‌లో కొన్ని కలిపారు కానీ ఆ తరవాత తీసివేశారు. దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపాల్సిన అవసరముంది. భద్రాచలం రెవిన్యూ డివిజన్, బూర్గంపాడు రెవిన్యూ మండలాలలో కొంత కలిపారు గానీ ఆ తరవాత తీసివేశారు. రేపు పొద్దున ప్రస్తుత ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద కార్యక్రమాలు చేపట్టాలంటే అక్కడ భూమి లేదు. ముంపు ప్రాంతాలవరకు ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు గానీ ప్రస్తుత ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో భూమికి భూమి పథకం కింద భూమిని కేటాయించాలంటే అక్కడ భూమి లభ్యత లేని పరిస్థితి ఉంది. ఆ విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? పోలవరం ప్రాజెక్ట్ పూర్తిగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రాజెక్టు కానీ కేంద్ర ప్రభుత్వం నియమించిన పోలవరం నిర్మాణ కమిటీలో తెలంగాణ చీఫ్ ఇంజనీర్, చీఫ్ సెక్రటరీ, ఆ ప్రాంతంలోని రెవిన్యూ అధికారులకు సభ్యులుగా వేసి వారికి కమిటీలో సమాన హక్కులు పెట్టడం ఎంతవరకు న్యాయం? ఇది పూర్తిగా ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్ట్. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రాజెక్టుకు తెలంగాణాలోని ముగ్గురు అధికారులను సభ్యులు వేయడం ఎంతవరకు సహేతుకం? దాని మీద ఏమైనా చర్యలు తీసుకుంటారో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, గౌరవసభ్యులు జ్యోతుల నెహ్రూ గారు, నరేంద్రకుమార్ గారు, వరుపుల సుబ్బారావు గారు, బుచ్చయ్య చౌదరిగారు చాలా విలువైన సూచనలు సలహాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో సెక్షన్ 90లో చాలా స్పష్టంగా చెప్పారు. "పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్ జాతీయ ప్రాజెక్టుగా ఉంటుంది. పోలవరం నీటిపారుదల ప్రాజెక్ట్‌ను బహుళార్థసాధక ప్రాజెక్ట్‌గా ప్రకటించబడుతుంది. ప్రజాప్రయోజనాల దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం దానిని తన ఆధీనంలోకి తీసుకొని పోలవరం నీటిపారుదల ప్రాజెక్టును అభివృద్ధి చేస్తుందని ప్రకటిస్తుంది. పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి కొత్తగా ఏర్పడే తెలంగాణ రాష్ట్రం తన సమ్మతిని తెలిపినట్లుగా

భావించడమైనది. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును నిర్మించడమే గాకుండా అటవీ, పర్యావరణ అనుమతులతో సహా అవసరమైన అనుమతులన్నీ పొంది పునరావాసం, పునర్నిర్మాణం పరిష్కార పద్ధతులను పాటిస్తుంది'' అని చాలా స్పష్టంగా చట్టంలో చెప్పారు. దానికి అనుగుణంగా పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి. పెద్దలు చెప్పినట్లుగా రాబోయే సాధకాబాధకాలన్నీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. ఎందుకంటే 1980 గోదావరి జల వివాదాల చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా ఎఫ్.ఆర్.ఎల్ 150 అడుగులు ఉండాలని నాలుగు రాష్ట్రాల సమ్మతితో సెంట్రల్ వాటర్ కమీషన్ డిజైన్ చేసింది. రాష్ట్ర విభజన జరిగిన తరవాత ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలుపుతూ భారత రాష్ట్రపతి గారి ఆమోదంతో కేంద్రం ఆర్డినెన్స్‌ను జారీ చేసింది. దానిని బిల్లు రూపంలో సభకు పంపించాల్సిన అవసరముంది. కానీ గత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ ఆ పనులేమీ చేయలేని పరిస్థితుల్లో ఎన్నికల తరవాత రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణ స్వీకారం చేయకముందే న్యూఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి గారిని కలిసి వివరించి వెంటనే ఆర్డినెన్స్ ఆవశ్యకతను కేంద్ర ప్రభుత్వానికి వివరించి భారత రాష్ట్రపతి గారి ఆమోదంతో ఆర్డినెన్స్ జారీ చేపించి తరవాత కేంద్ర కేబినెట్ ఆమోదం త్వరితగతిన పూర్తయిన తరవాత పోలవరం ముంపు గ్రామాలను, మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, అదేవిధంగా భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోది గారికి, ఆ విషయంలో చొరవ చూపిన కేంద్ర మంత్రి శ్రీ వెంకయ్యనాయుడు గారికి కృతజ్ఞతలు. మన రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు కూడా అన్ని పార్టీల సభ్యుల వద్దకు వెళ్లి వారిని ఒప్పించి ఈ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదం పొందేందుకు ఈ విషయంలో చాలా కష్టపడినందున వారందరికీ కృతజ్ఞతలు. అలాగే గౌరవసభ్యులు చేసిన విలువైన సూచనలు, సలహాలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం.

నరేంద్రకుమార్ గారు చెప్పినటుగా తప్పకుండా పునరావాసం కోసం అవసరమైన భూసేకరణ విషయంలో భూమికి భూమి పథకంలో వారికి పూర్తి సహాయ సహకారాలు అందించవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంది. తప్పకుండా పూర్తి స్థాయిలో వారికి న్యాయం జరుగుతుంది. పక్క రాష్ట్రానికి సంబంధించిన అధికారులను పోలవరం నిర్మాణ కమిటీలో నియమించిన విషయాన్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చాం. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రిగారు ఢిల్లీ వెళ్లి స్వయంగా ప్రధానమంత్రిగారిని, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి ఉమాభారతి గారిని కలిసి తీసుకోవలసిన చర్యల గురించి తెలియజేశారు. ఉమాభారతి గారిని నెలలో రెండు సార్లు కలిసివస్తున్నాం. ఇప్పటివరకు ఖర్చు పెట్టిన రూ.5000కోట్లు గానీ, ఈ సంవత్సరం రావలసిన రూ.2000 కోట్లు గానీ వెంటనే అథారిటీ ద్వారా ఖర్చు చేయడానికి చర్యలు వేగవంతం చేయమని కోరాం. దానికి సంబంధించిన నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వం తెలియజేయాలి. తప్పకుండా పునరావాసం విషయంలో గిరిజనుల హక్కులు కాపాడడంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక భాధ్యత వహించి వారికి ఎటువంటి కష్టాలు, ఇబ్బందులు కలుగకుండా

చేస్తుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ముంపు గ్రామాలు, మండలాల బదలాయింపులో అన్ని చర్యలు తీసుకుంటాం. గౌరవసభ్యులు ఇచ్చిన సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుంటాం.

పోలవరం ప్రాజెక్ట్ బహుళార్థసాధక ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ ద్వారా 960 మె.వా విద్యుదుత్పత్తి అవుతుంది. వెనుకబడిన ప్రాంతాలకు సాగునీరు అందించడంతోబాటు, విశాఖపట్టణానికి 23టీఎంసీల నీరు తాగునీటికి, పరిశ్రమల అవసరాలకు అందించవచ్చు. 540 గ్రామాలలోని 25 లక్షల జనాభాకు తాగునీరు వస్తుంది. గోదావరి డెల్టాలో పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణకు వస్తుంది. కృష్ణా డెల్టాలో 13లక్షల ఎకరాలు స్థిరీకరించడానికి నీరందించవచ్చు. పోలవరం ప్రాజెక్ట్‌ను త్వరితగతిన నాలుగు సంవత్సరాలలో పూర్తి చేసుకుంటే వెనుకబడిన ప్రాంతం, కరవు పీడిత ప్రాంతమైన రాయలసీమకు చాలా ఇబ్బందులున్నాయి. వర్షపాతం చాలా తక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వారి నీటి అవసరాలు కూడా తీర్చవలసిన అవసరముంది. తప్పకుండా సభ్యులందరూ సహకరించి ఈ ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకరించాలని కోరుతున్నాను.

...

శ్రీ జ్యోతుల వెంకట అప్పారావు (జ్యోతుల నెహ్రూ) (జగ్గంపేట): అధ్యక్షా, నేను ప్రశ్న వేశాను. మాట్లాడే అవకాశం ఇవ్వండి.

**MR SPEAKER: Please co-operate. Only single supplementary from now onwards. Please be seated Nehru garu.**

**Question No. 284 (105) Minister for Rural Development and Housing**

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ 1వ దశ క్రింద గృహ నిర్మాణ రుణాలను మంజూరు చేసిన వ్యక్తుల సంఖ్య ఎంత;

ఆ) ఆ గ్రామంలో ఐఏవైయుపి క్రింద గృహాల మరమ్మతుల కోసం మంజూరు చేసిన రూ. 6000/- ల మొత్తాన్ని పొందిన వ్యక్తుల సంఖ్య ఎంత ; అందులో మట్టి, బంక మన్నుతో కట్టిన గృహాల సంఖ్య ఎంత ;

ఇ) గ్రామంలోని సదరు పథకంలో ఏదేని నిధుల దుర్వినియోగం జరిగిందా;

ఈ) అయితే, దుర్వినియోగం జరిగిన పరిమాణమెంత; వాటిని ఎప్పటిలోగా తిరిగి రాబట్టడమవుతుంది?

**<u>గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి (శ్రీమతి కిమిడి మృణాళిని) గారి సమాధానం:</u>**

అ) తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ 1వ దశ క్రింద 1237 గృహాలను మంజూరు చేయడమయింది.

ఆ) తూర్పు గోదావరి జిల్లా, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామంలో 2005-06 మరియు 2006-07 సంవత్సరాలలో ఐఎవైయుపి క్రింద అప్‌గ్రేడేషన్ కోసం ఒక్కొక్కదానికి రూ.6000/- ల యూనిట్ వ్యయంతో 919 గృహాలను మంజూరు చేయడమయింది.

ఇ) తృతీయ పక్షం ఏజెన్సీ తనిఖీ చేసిన మీదట రూ.59.98 లక్షలు దుర్వినియోగం అయినట్లుగా నివేదించడమయింది.

ఈ) రెగ్యులర్ విచారణకు ఆదేశించడమయింది. ఈ విచారణ కొనసాగుతున్నది. విచారణ పూర్తయిన మీదట మొత్తాన్ని తిరిగి రాబట్టడానికి చర్యను ప్రారంభించడమవుతుంది. ఇంతేగాకుండా, బాధ్యులైన వ్యక్తులపై క్రిమినల్ కేసును దాఖలు పరచి, 05-08-2009 తేదీ గల భారత శిక్షా స్మృతిలోని 403, 406 మరియు 409 సెక్షన్ల క్రింద కేసు నెం. 138/2009 గా నమోదు చేయడమయింది.

* * *

శ్రీ వి.జోగేశ్వరరావు (మండపేట): అధ్యక్షా, మంత్రి గారి సమాధానంలో తూర్పుగోదావరి జిల్లా, మండపేట మండలం, తాపేశ్వరం గ్రామంలో మొదటి దశ క్రింద ఇందిరమ్మ 1237 గృహాలను మంజూరు చేసినట్టుగా తెలియజేశారు. కానీ, ఆ సమాధానం సత్యదూరం. వాస్తవానికి 1733 మంది ఆ గ్రామంలో లబ్ధిదారులున్నట్టుగా, ప్రభుత్వం మంజూరు చేసిన గృహాల సంఖ్య కూడా 1733 గా లెక్కలున్నాయి. అందుకు సంబంధించిన జాబితా నకలును కూడా తమరి పరిశీలనార్థం పంపుతున్నాను. తాపేశ్వరం గ్రామానికి 1733 గృహాలు మంజూరైనట్టుగా ప్రభుత్వ లెక్కలుంటే ఆ తరువాత తప్పులేమైనా ఉంటే సరిచేసుకునే విధంగా జాబితాను ఆన్‌లైన్‌లో ఉంచగా ఆ రాత్రే స్కామ్‌కు సూత్రదారైనటువంటి జిల్లా గృహ నిర్మాణ శాఖ పి.డి.గారు ఆ సంఖ్యను 1145 క్రింద సరిచేయించారు. ఆ 1145 గృహాల మీద వార్తా పత్రికల్లో న్యూస్ వస్తుంటే, అప్పుడు పి.డి. గారు 1145 గృహాలకు సంబంధించి విచారణ చేయమని అమలాపురం గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను ఆదేశించగా, వారు

సుమారు రెండు కోట్ల రెండు లక్షల రూపాయల మేరకు అందులో స్కామ్ జరిగిందని నివేదికను ఇచ్చారు. అంటే ముందుగా ఉన్న తేడా 588 గృహాలు, రెండింటి ఖర్చును కలిపితే సుమారు రూ.4.00 కోట్ల స్కామ్ గృహాల నిర్మాణంలో గానీ, మంజూరులో గానీ జరిగినట్టుగా సమాచారం ఉంది.

అంతేగాకుండా, ఐఎవైయుపి స్కీమ్ ద్వారా 919 గృహాలకు గాను యూనిట్ వ్యయం క్రింద రూ.6,000/- లు మంజూరు చేసినట్టుగా గౌరవ మంత్రి గారు రెండవ ప్రశ్నకు సమాధానంగా చెప్పడం జరిగింది. కానీ నా దగ్గర ఉన్న సమాచారం ప్రకారం మంత్రి గారు చెప్పినట్టుగా 919 గృహాలు కాదు, మొత్తం 1200 గృహాలు మంజూరైనట్టుగా పక్కా సమాచారం ఉంది. ఇక్కడ ఒక విషయాన్ని మనం గమనిస్తే, 2005-06 వ సంవత్సరం నాటికి తాపేశ్వరం గ్రామ పంచాయతీలో వాస్తవంగా నిర్మిస్తున్న గృహాలు 1167. హౌసింగ్ స్కీమ్ ద్వారా నిర్మిస్తున్న గృహాలు 1733. అదే విధంగా ఐఎవైయుపి స్కీమ్ క్రింద నిర్మిస్తున్న గృహాలు 1200. మొత్తం కలిపి 4,100 గృహాలను తాపేశ్వరం గ్రామంలో నిర్మిస్తున్నట్టుగా లెక్కలు చెబుతున్నాయి. కానీ, 2009వ సంవత్సరం నాటికి తాపేశ్వర గ్రామంలోని ఓటర్ల సంఖ్య 5,144 మంది. అంటే భార్య మరియు భర్త చెరొక గృహంలో నివసిస్తున్నట్టుగా ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. అంటే ఒక్కొ ఇంటికి 1.25% ఇంచుమించుగా ఇండ్లు, ఓటర్లు ఉన్నట్టుగా తెలుస్తోంది.

అధ్యక్షా, 2005వ సంవత్సరం నుంచి 2014 వ సంవత్సరం ఈరోజు వరకు కూడా తాపేశ్వరం గ్రామ పంచాయతీ వారు కొత్తగా పన్నులు విధించినటువంటి గృహాల మొత్తం 171 గృహాలకు మాత్రమే. హైదరాబాద్ నుంచి గాయత్రి ఎడ్యుకేషన్ పేరుతో ఒక తృతీయ పక్షం ఏజెన్సీ సంస్థను తాపేశ్వరానికి పంపి ఊరికె మొక్కుబడిగా విచారణ జరిపించి రూ.59.98 లక్షలు దుర్వినియోగం అయినట్టుగా నివేదికను తయారుచేయించి, దానిపైన క్రిమినల్ కేసు నమోదు చేసినట్టుగా చెబుతున్నారు. కానీ వాస్తవానికి ఆరు సంవత్సరాల క్రితమే ఆ అంశమ్మై కేవలం క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగింది. ప్రభుత్వధనం దుర్వినియోగానికి పాల్పడిన వ్యక్తుల పైన, అధికారుల పైన ఇంతవరకు ఎటువంటి క్రిమినల్ చర్యలు చేపట్టలేదు. ఆర్ ఆర్ యాక్ట్ క్రింద కూడా ఎటువంటి చర్యను బాధ్యులపైన ప్రభుత్వం తీసుకొనలేదు. అందుకు గల కారణం ఈ స్కామ్‌లో ఉన్నటువంటి ఉన్నతాధికారులు, ఆనాటి రాజకీయ నాయకులే.

అధ్యక్షా, విచారణ నిమిత్తం హైదరాబాద్ నుంచి వచ్చిన గాయత్రి ఎడ్యుకేషన్ అనే సంస్థ విచారణ అనంతరం ఆనాటి తాపేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ భర్త అయినటువంటి శ్రీ సలాది శ్రీనివాసరావు అనే ఒక ప్రైవేట్ వ్యక్తి ప్రమేయం ఉందనే నెపంతో, ప్రధాన సూత్రదారి ఆయనే అని నిర్ధారించి, ఆ వ్యక్తి పైన కూడా క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఆయన ఈనాడు వై.ఎస్.ఆర్.సి.పి. నాయకుడిగా ఎదిగారు.

నేను ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారిని ఒక విషయమై అడుగుతున్నాను. మొదటి ప్రశ్న క్రింద తాపేశ్వరం గ్రామంలో ఇందిరమ్మ గృహాల నిర్మాణం నిమిత్తం ఎంత మంది లబ్ధిదారులకు ఎంత మొత్తం సొమ్ము ఇచ్చారు? వాస్తవానికి ఎన్ని గృహాలుండాలి? ప్రస్తుతం ఉన్న గృహాలెన్ని?

అదే విధంగా రెండవ ప్రశ్న క్రింద ఐఎవైయుపి స్కీమ్ క్రింద తాపేశ్వరం గ్రామానికి ఎన్ని గృహాలకు ప్రభుత్వం నుండి డబ్బు అందింది? ప్రస్తుతం ఎన్ని గృహాలు ఆ పథకం క్రింద ఉన్నాయి?

మూడవ ప్రశ్న ఏమిటంటే, గత ఐదు సంవత్సరాల నుంచి అర్హులైన లబ్ధిదారులకు తాపేశ్వరంలో ఎన్ని గృహాలను మంజూరు చేశారు? ఇంకా తాపేశ్వరంలో అర్హులైన లబ్ధిదారులెందరు? నాకున్న సమాచారం ప్రకారం అర్హులైన నిరుపేదలు తాపేశ్వరం గ్రామంలో చాలా మంది ఉన్నారు. వారికి సత్వరమే గృహాలను మంజూరు చేయాల్సిన అవసరముంది. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వం ఈరోజు వరకు కూడా ఎటువంటి లోన్స్‌ను ప్రభుత్వం ఇవ్వడం లేదు. ఎప్పటి నుంచి నిజమైన అర్హులైన నిరుపేద లబ్ధిదారులకు తాపేశ్వరం గ్రామంలో ప్రభుత్వం తరఫున గృహ నిర్మాణ ఋణాలను ఇవ్వబోతోంది?

నాల్గవ ప్రశ్న క్రింద కేవలం మండపేట మండలం తాపేశ్వరం గ్రామమే గాకుండా మొత్తం మండపేట మండలంలోని అన్ని గ్రామాల్లో గృహాల మంజూరు, నిర్మాణ వ్యయంపైన విచారణ చేపట్టాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. తాపేశ్వరం గ్రామం కేవలం మచ్చుతునకే. ప్రభుత్వధనం దుర్వినియోగమైనట్టుగా సమాచారం ఉంది. ఆరు సంవత్సరాల క్రితమే క్రిమినల్ కేసు నమోదు చేసినప్పటికి ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు చర్యలు చేపట్టలేకపోతోందో కూడా తెలియజేయాలని తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. సదరు విచారణను ఎన్నిరోజుల్లో ప్రభుత్వం పూర్తిచేస్తుందో కూడా తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, చాలా దురదృష్టకరమైన సంఘటనగా నేను భావిస్తున్నాను. నేను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖామంత్రిగా, ఒక బాధ్యతాయుతమైన పొజిషన్‌లో ఉన్నటువంటి నేను గౌరవ సభ్యులు సభలో వేసిన ప్రతి ప్రశ్నకు కూడా హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఈ విధంగా చెప్పాల్సిరావడాన్ని దురదృష్టంగా భావిస్తున్నాను. ఎందుకంటే, గౌరవ సభ్యులు శ్రీ వి.జోగేశ్వరరావు గారు చేసిన ఆరోపణలు వాస్తవం. తాపేశ్వరం గ్రామంలోని ఇందిరమ్మ గృహాలకు సంబంధించి 1237 గృహాలకుగాను ఆన్‌లైన్‌లో 1136 గృహాలుగా రిజిష్టర్ అయిన మాట వాస్తవం. ఆ అంశంపైన నేను స్వయంగా రీచెక్ చేస్తానని గౌరవ సభ్యులకు తమరిద్వారా తెలియజేస్తున్నాను. అందులో, amounts paid for 201 houses

where construction is not yet started, దానికి గాను రూ. 53.22 లక్షలు. Amounts paid to old houses for eight houses is Rs.2,49,000/-., Double payments made to the same five houses is Rs.1,69,000/-. Amounts paid to pink card holders. ఇది చాలా దురదృష్టకరమైన పరిణామం. ఎందుకంటే తెల్ల రంగు రేషన్ కార్డ్ దారులకు అర్హులైన దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలకే ప్రభుత్వం గృహాలను మంజూరు చేయాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా ఉన్న ఎనిమిది గృహాలకు గాను రూ.2,58,000/- లు చెల్లింపులు జరిగినట్టుగా నివేదిక ఉంది. మొత్తం కలిపి రూ.59.98 లక్షల ప్రభుత్వధనం దుర్వినియోగం అయినట్టుగా విచారణలో తేలింది. అయితే ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో హౌసింగ్ డిపార్ట్‌మెంట్ మేనేజింగ్ డైరెక్టర్ గారు క్రిమినల్ కేసును 138/2009 u/s 403, 406 & 409 I.P.C. on 05.08.2009 తేదిన మండపేట పోలీస్ స్టేషన్ పైన జిల్లా స్థాయిలో ఫిర్యాదు చేయడం జరిగింది. శ్రీ జి.యస్.వి.యస్. గణేశ్వరరావు, ఎ.ఇ. హౌసింగ్, శ్రీ ఉమామహేశ్వరరావు, ఎం.డి.వో. శ్రీ రంగారావు, ఎం.డి.వో. శ్రీ పి. రఘురామ్ కుమార్, ఎ.ఇ. హౌసింగ్, శ్రీ సత్యబాబు, వర్క్ ఇన్స్‌పెక్టర్, హౌసింగ్, శ్రీ సలాడి వెంకటేశ్వరరావు, శ్రీనుబాబు H/o Smt. S.Swarna Kumari, who is Sarpanch of Tapeswaram Gram Panchayathi and also V.A.O. Member of President and Treasurer, Sarpanch of Tapeswaram, Smt. Swarna Kumari.

అధ్యక్షా, ఆనాడు పోలీస్ స్టేషన్‌లో తెలిపినటువంటి వ్యక్తులపైన ఫిర్యాదు ఇచ్చినప్పటికి కూడా అక్కడున్నటువంటి పోలీస్ అధికారులు సదరు దోషులపైన ఏమి చర్యలు తీసుకోలేదు.

...

ఈ విధంగా పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ అక్కడున్న పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. దీని పైన తాపేశ్వరం గ్రామానికి చెందిన వరరాజశేఖర్ అనే వ్యక్తి పోలీసు డిపార్ట్‌మెంటు వారు హౌసింగ్ డిపార్ట్‌మెంటు వారు యాక్షన్ తీసుకోవడం లేదని హైకోర్టులో కేసు ఫైల్ చేయగా, రెండు నెలల్లో చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీసు డిపార్ట్‌మెంటును ఆదేశిస్తూ హైకోర్టు ఉత్తరులను జారీ చేయడం జరిగింది. మళ్లీ మండపేట పోలీసు స్టేషన్ వారు, గాయత్రీ రూరల్ ఎడ్యుకేషన్ సొసైటీ శ్రీకాకుళం వారిని పోలీసు స్టేషన్‌కి వచ్చి ఏ విధంగా ఎంక్వైరీ జరిపించారు, ఏ విధంగా మీరు చేశారో వచ్చి సమాచారం ఇవ్వమని కోరడం జరిగింది. అయినా వాళ్లు రావడానికి భయపడి రాకపోవడం జరిగింది. తర్వాత హౌసింగ్ కార్పోరేషన్ ఎండి గారు, ఎస్ఇ గారిని ఎంక్వైరీ చేయమని నియమించడం జరిగింది. మూడు దఫాలుగా ఎంక్వైరీ చేశారు, ఎంక్వైరీ ప్రాసెస్‌లో ఉంది. ఈ లోపల మండపేట ఎమ్మెల్యే గారు తేది 24.09.2011 నాడు రంపచోడవరంలో జరిగిన పిఓ ఐటిడిఏ గవర్నింగ్ బాడీ మీటింగులో అర్హులైన లబ్ధిదారులకు బిల్ పేమెంటు చెయ్యాలని కోరడం జరిగింది. దాని పైన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ గారు 13 టీములను తనిఖీ చేయు నిమిత్తం పంపించడం జరిగింది.

**MR.SPEAKER: Minister garu, If you agree that all the allegations are found to be true, then please take necessary action.**

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి) ః అధ్యక్ష ఇవన్నీ వాస్తవాలు, ఇప్పుడు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు ఎంక్వైరీ కూడా జరుగుతోంది. ఎంక్వైరీ చేసి ఎవరైతే ఈ విధమైన ఆరోపణల్లో ఉన్నారో వారందరి మీద ఖచ్చితంగా చర్యలు తీసుకొని, వారి నుండి రావాల్సిన డబ్బంతటినీ ప్రభుత్వ పరంగా రాబట్టడం జరుగుతుందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ః క్వశ్చన్ నెం.300 మినిస్టర్ ఫర్ లేబర్ అండ్ ఎంప్లాయిమెంట్..

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్) ః (మైక్ లేకుండా) హౌసింగ్ మీద రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సమస్యల మీద ఎంక్వైరీ చేయించాల్సిందిగా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని (చీపురుపల్లి) ః అధ్యక్షా, సభలో ఉన్న ప్రతి శాసనసభ్యుడు, మండల స్థాయి అధ్యక్షులు, జెడ్‌పిటిసి సభ్యులు, గ్రామ పంచాయితీ అధ్యక్షులు, ఎంపిటిసి సభ్యులు, ప్రజలందరి నుండి ఇదే సమస్య ముందుకు వస్తుంది. ఈ విధమైన ఇబ్బంది ఉంది దీని మీద ఖచ్చితమైన ఎంక్వైరీ జరిపించండి, అర్హులైన వారికి బిల్స్ ఇవ్వండి, అనర్హులైన వారికి శిక్ష పడే విధంగా చూడండని కోరడం జరుగుతోంది. దీని మీద ప్రభుత్వం తప్పకుండా చర్యలు తీసుకుంటుంది. అదే విధంగా జియోట్యాగింగ్ కూడా జరపాలని ప్రభుత్వం నిర్ణయించింది. 31 డిసెంబర్, 2014 నాటికి జియోట్యాగింగ్‌ని పూర్తి చేసి, అర్హులైన వారికి బిల్ పేమెంట్లు జరుగుతాయి. అనర్హుల మీద తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

(ఈ దశలో కొందరు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు ' 1990 నుండి జరిగిన అక్రమాల పైన ఎంక్వైరీ చేసే నిమిత్తం సభా సంఘాన్ని నియమించాలి' అన్నారు)

మిస్టర్ స్పీకర్ ః ఏదైనా ఉంటే పిటీషన్స్ ఇవ్వండి.

**ప్రశ్న నెం.300 (106) సర్వ శ్రీ కలమట వెంకటరమణ మూర్తి (పాతపట్నం), ఎం.ఎల్.ఏ.**

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) అనేక మంది రైతులు, అసంఘటిత రంగంలోని కార్మికులు, వర్కర్లు శ్రీకాకుళం జిల్లా నుండి ప్రతి సంవత్సరం వలస వెళ్లుతున్నారన్న విషయం వాస్తవమేనా?

ఆ) అట్టి వలసలపై ప్రభుత్వం ఏదైన సర్వేను నిర్వహించడమైందా?

ఇ) అట్టి వలసలను నివారించే క్రమంలో జిల్లాలోనే ఉపాధి కల్పనను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి (శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు (టెక్కలి))

అ) అవునండీ.

ఆ) లేదండీ.

ఇ) జీవనోపాధి కోసం గ్రామాల నుండి వలసలను నివారించే క్రమంలో వ్యవసాయ మాంధ్యం ఉన్న కాలంలో ఉపాధి కల్పనను ఏర్పాటు చేసేందుకు పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ద్వారా మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన హామీ పథకాన్ని (ఎంజిఎన్ఆర్ఇజిఎస్) ప్రభుత్వం అమలుపరుస్తున్నది.

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం)ః అధ్యక్షా, గౌరవ మంత్రి గారు 'సి' ప్రశ్నకు సమాధానంగా జీవనోపాధి కోసం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పథకాన్ని అమలు చేస్తున్నామని చెప్పారు. 2007వ సంవత్సరంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. అప్పటి నుంచి వలసల నివారణా కార్యక్రమం అమలు జరిగి ఉంటే, ప్రస్తుతం ఈ వలసలు ఉండేవి కాదు. కానీ ఇప్పటి వరకు శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు వలసలు వెళుతున్నారు. ప్రభుత్వం తక్షణమే దీని మీద తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము. అలాగే మొన్న ఈ మధ్య చెన్నైలో ఒక భవనం కూలిన దుర్గటనలో శ్రీకాకుళం విజయనగరం జిల్లాలకు చెందిన 40 నుండి 45 మంది చనిపోవడం జరిగింది. తమిళనాడు ప్రభుత్వం మరియు మన ప్రభుత్వం కూడా వాళ్లకు కాంపెన్సేషన్ చెల్లించింది. కానీ ఎవరైతే ఆ భవనాన్ని నిర్మిస్తున్నారో ఆ యజమాని మీద ఏ విధమైన చర్యలను తీసుకోలేదు. ముఖ్యంగా ఆ యజమాని నుంచి, ఎవరైతే చనిపోయిన కార్మకులు ఉన్నారో వారికి నష్టపరిహారాన్ని ఇప్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వం మీద ఉంది.

MR.SPEAKER: This is unrelated. The accident happened in Chennai. This Government is not concerned with that.

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం)ః అక్కడికి వలస వెళ్లిన కార్మికులకు సంభవించిన దుర్గటనను గురించి చెబుతున్నాం సార్. ఇది వలస కార్మికులందరికీ

సంబంధించిన సమస్య. మన గౌరవ ముఖ్యమంత్రి గారు కూడా వారిని పరామర్శించడానికి చెన్నైకి వెళ్లారు. అక్కడికి వెళ్లినప్పుడు వారు ఒక మాట చెప్పారు. మీ గ్రామాల్లో మీ జిల్లాలో ఉపాధి అవకాశాలను కల్పించి చెన్నైలో వచ్చిన కూలీ రేట్లను స్థానికంగా అందే విధంగా ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. అది ఎప్పటి నుంచి అమలు చేస్తారో తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు (టెక్కలి) : అధ్యక్షా, శ్రీకాకుళం విజయనగరం జిల్లాల నుంచి ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు చాలా ఎక్కువగా ఉన్న సంగతి అందరికీ తెలిసిన విషయమే. దేశంలో ఎక్కడ ఏ యాక్సిడెంట్ జరిగినా అక్కడ శ్రీకాకుళం విజయనగరం జిల్లాల వలస కూలీలు ఉన్న సంఘటనలను ఈ మధ్య కాలంలో మనం చూశాము. శ్రీకాకుళం జిల్లా నుండి గానీ విజయనగరం జిల్లా నుండి గానీ ఎంత మంది వలస వెళుతున్నారనే లెక్కలు ఇంత వరకు ప్రభుత్వం దగ్గర లేవు. ప్రతి సంవత్సరం సుమారు లక్షా 10 వేల మంది ఇతర జిల్లాలకు ఇతర రాష్ట్రాలకు వలస వెళుతున్నారని అంచనా వేయడం జరిగింది. మేము అధికారంలోకి వచ్చిన తర్వాత, ఒక పైలెట్ ప్రాజెక్టు క్రింద శ్రీకాకుళం మరియు విజయనగరం జిల్లాల తీసుకొని ప్రతి సంవత్సరం ఎంత మంది వలసలు వెళుతున్నారు ఆ లెక్కలు ప్రభుత్వం దగ్గర ఉండాలి, ఇటువంటి వలసలను నివారించడానికి ఎటువంటి కార్యక్రమాలను చేపట్టాలనే ఆలోచనతో ఒక పైలెట్ ప్రాజెక్టు క్రింద ఈ రెండు జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. వలసలు అనేవి రెండు రకాలుగా జరుగుతున్నాయి. ఒకటి, పని లేక వలస వెళ్లడం, రెండు ఎక్కువ వేతనాలు ఆయా ప్రాంతాల్లో దొరుకుతాయని కుటుంబం మొత్తం కలిసి వెళ్లి అయిదారు మాసాలు పని చేసుకొని, కొంత డబ్బు సంపాధించుకొని తిరిగి వచ్చేందుకు కొంత మంది వలస వెళుతున్నారు. అందుకే మేము కూడా ఇతర ప్రాంతాల్లో వారికి ఎంత మొత్తంలో వేతనాలు అందుతున్నాయనే వివరాలను పరిశీలించి, అంతే మొత్తంలో వేతనాలు వారి జిల్లాల్లో వారి గ్రామాల్లో అందేవిధంగా ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఆలోచిస్తుందనే విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మొన్న జరిగిన చెన్నై దుర్ఘటన గురించి మాట్లాడుతూ గౌరవ సభ్యులు అన్నారు, ప్రభుత్వాలు ఇచ్చే నష్టపరిహారాన్ని ఇచ్చాయి గానీ, ఏదైతే భవనంలో ఈ యాక్సిడెంట్ జరిగిందో ఆ యాజమాన్యం నుండి ఇంకా డబ్బు రాలేదని అన్నారు. ఇప్పటికే మేము తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నాము. ఆ బిల్డింగ్ యాజమాన్యం మీద తమిళనాడు ప్రభుత్వం కేసును కూడా రిజిష్టర్ చేసింది. మేము తప్పనిసరిగా వీలైనంత తొందరలో ఆ యాజమాన్యం నుంచి రూ.7,50,000 వర్క్ మెన్ కాంపెన్‌సేషన్‌ని తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటికే మా అధికారులు తమిళనాడు ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నారు. తప్పనిసరిగా సభ్యులకు హామీనిస్తున్నాను. ఆ కాంపెన్‌సేషన్‌ని వీలైనంత తొందరగా తీసుకొచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**ప్రశ్న నెం.18 (107) శ్రీ గద్దె రామ్మోహన్ (విజయవాడ ఈస్ట్), ఎం.ఎల్.ఏ.**

**గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః**

శ్రీ పి.నారాయణః అధ్యక్షా, సభ్యులు అడిగినట్లు గత మూడు సంవత్సరాల నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా? అని అడిగారు. అవును చెల్లించడంలేదు అధ్యక్ష. 2009-10 సంవత్సరానికి రూ.17,58,085, 2010-11 సంవత్సరానికి రూ.53,27,423, 2011-12 సంవత్సరానికి రూ.10,30,52,175, 2012-13 సంవత్సరానికి రూ.4,54,49,719, 2013-14 సంవత్సరానికి రూ.2,85,63,520, 2014-15 సంవత్సరానికి రూ.8,40,45,900 ఈ విధంగా మొత్తం రూ.26,81,96,838 లను చెల్లించాలి. దీని గల కారణాలను రెండవ ప్రశ్నగా అడిగారు. దీనికి గల కారణాలను చూసినట్లయితే మొదటి కారణం, ఆ మున్సిపల్ కార్పోరేషన్‌లో సంవత్సరానికి వచ్చే మొత్తం రిసీట్స్ రూ.210 కోట్లు.

ప్రశ్న నెం.18**(107)**శ్రీ గద్దె రామ్మోహన్ (విజయవాడ ఈస్ట్), ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) గత మూడు సంవత్సరాల నుండి విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌లో కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదన్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఇందుకు సంబంధించిన కారణాలు ;

ఇ) ఎప్పటిలోగా ఆ బిల్లులన్నీ పరిష్కరించబడతాయి ?

**పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.నారాయణ):**

అ) అవునండీ. 2009-10 సంవత్సరానికి రూ.17,58,085/- 2010-11 సంవత్సరానికి రూ.53,27,463/-, 2011-12 సంవత్సరానికి రూ.10,30,52,175/- 2012-13 సంవత్సరానికి రూ.4,54,49,719/-, 2013-14 సంవత్సరానికి

రూ.2,85,63,520/-, 2014-15 సంవత్సరానికి రూ.8,40,45,902/- మొత్తం కలిపి రూ.26,81,96,838/- చెల్లించాలి.

ఆ) మొదటి కారణం ఆ మునిసిపల్ కార్పోరేషన్‌కు వచ్చే మొత్తం రిసీట్స్ సంవత్సరానికి రూ.210 కోట్లు కాగా అయ్యే ఖర్చు రూ.270 కోట్లు అంటే రూ.60 కోట్లు ఖర్చు ఎక్కువ అయ్యే విధంగా అక్కడ ప్లానింగ్ జరిగింది. సరైన ప్లానింగ్ జరగలేదు.

రెండవ కారణం ప్రతీ నెలా రూ.3 కోట్లు బ్యాంకుకి కడుతున్నారు. అంటే సంవత్సరానికి రూ.36 కోట్లు బ్యాంకుకి కట్టాల్సి వస్తోంది.

మూడవ కారణం జెఎన్ఎన్‌యూఆర్ఎమ్ క్రింద ప్రాజెక్టులు తీసుకువచ్చారు. మునిసిపల్ కార్పోరేషన్ 30 శాతం కాంట్రిబ్యూషన్ చేయాలి. ఆ కాంట్రిబ్యూషన్‌కి తగిన విధంగా ప్లానింగ్ చేయనందు వలన అధిక భారమైంది.

నాలుగవ కారణం గత 12 సంవత్సరాల నుంచి అక్కడ బాగా అవినీతి జరిగి రెవెన్యూ విషయం కూడా పట్టించుకోలేదు. ఈ నాలుగు కారణాల వలన బాకీలు ఎక్కువయ్యి డబ్బులు చెల్లించలేదు.

ఇ) మెమో నెం.1248 కింద తేదీ 01.09.2014 న రూ.40 కోట్లు అడ్వాన్సుగా ఇవ్వడం జరిగింది. దాని ద్వారా కొంత వెసులుబాటు ఉంటుందని తెలియచేస్తున్నాను.

శ్రీ గద్దె రామ్మోహన్ (విజయవాడ ఈస్ట్): అధ్యక్షా, ఈరోజు సభలోకి రాగానే ఈ ప్రశ్నకు సమాధానం చూసి షాక్ అయ్యాను. సాధారణంగా నేను కూల్‌గా ఉండే మనిషిని ఈ పేపర్‌లో ఉన్న సమాధానం చూసి చాలా షాక్ అయ్యాను. దీంట్లో మొదటి ప్రశ్నకు సమాధానం లేదండీ, రెండవ ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు, మూడవ ప్రశ్నకు ఈ ప్రశ్న ఉత్పన్నం కాదని సమాధానం ఇచ్చారు. కానీ మంత్రి గారు ఈ సమాధానాలు చెప్పకుండా నిజమైన సమాధానాలు చెప్పారు. వారిని మీద్వారా ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం పార్టీ వారి మంత్రి వర్గం యొక్క గొప్పతనం అదే. మంత్రి గారు గత మూడు నెలల నుంచి మేము అడిగిన అన్ని రిక్వెస్టులను మన్నిస్తూ ఆయన తరచూ చర్చిస్తూ మాకు సహకరిస్తున్నారు.

అధక్షా, ఇప్పటి వరకూ విజయవాడ నగరపాలక సంస్థకు రూ.56 కోట్లు రిలీజ్ చేశారు. ఇంత చేసిన వాళ్లు మరో రూ.60 కోట్లు ఇస్తే మేము పూర్తిగా బయటపడతాం. మీద్వారా వారిని మరో రూ.60 కోట్లు షార్ట్‌లోనుగా ఇప్పించమని కోరుతున్నాను. ఎందుకంటే మన వ్యవస్థలో

కాంట్రాక్టర్ వ్యవస్థ లేకుండా మనం నడపలేము. కాంట్రాక్టర్లకు నాలుగైదు సంవత్సరాల నుంచి బిల్లులు చెల్లించలేకపోతే అభివృద్ధి కుంటుపడుతుంది. చిన్న పని జరగాలన్నా ఇబ్బందిగా ఉంది. అందువలన మీద్వారా మంత్రి గారిని మరో రూ.3 కోట్లు తక్షణమే రిలీజ్ చేసి మా విజయవాడ నగరాన్ని రక్షించమని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ బొండా ఉమామహేశ్వరరావు (విజయవాడ సెంట్రల్): అధ్యక్షా, ఈ విషయం విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన చాలా సీరియస్ విషయం. 2010, సెప్టెంబరు నుంచి మూడున్నర సంవత్సరాల పాటు స్పెషల్ అధికారుల పరిపాలనలో విజయవాడ నగరపాలక సంస్థ దాదాపుగా దివాలా తీసే పరిస్థితికి వచ్చింది. జీతాలు ఇచ్చే పరిస్థితి లేక, కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక, డ్వాక్రా సంఘాల ద్వారా పని చేసేవారికి, రెగ్యులర్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితిలో లేరు. గత ప్రభుత్వంలో 2010, సెప్టెంబరు నుంచి మూడున్నర సంవత్సరాలు స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో అప్పుడున్న కమీషనర్లు గానీ అధికారులు గానీ వాళ్ల మీద చాలా ఎలిగేషన్స్ వచ్చాయి. కాంట్రాక్టర్లతో కుమ్మక్కై ప్రజా ధనాన్ని ఇష్టారీతిన అప్పుడున్న కమీషనర్లు గానీ, అధికారులు గానీ దుర్వినియోగం చేయడం వలన కార్పోరేషన్ దివాలా తీసే పరిస్థితికి వచ్చింది. జెఎన్ఎన్‌యూఆర్ఎం నిధులను ఇష్టారీతిన పనులకు మళ్లించడం వలన ఈ గ్రాంటు నుంచి విఎంసీకి ఇవేళ విడుదల కావలసిన నిధులు కూడా విడుదలయ్యే పరిస్థితి లేదు. దాని మీద ఒక కమీషన్ కూడా నియమించడం జరిగింది. ఈరోజున జెఎన్ఎన్‌యూఆర్ఎం ఇళ్లను కూడా ఇష్టారీతిన కమీషనర్ గారు గానీ, అప్పుడున్న అధికారులు గానీ, స్థానిక నాయకులు గానీ అమ్ముకోవడం వలన వేరే ఊరి నుంచి స్థానికులకు ఇవ్వాల్సిన ఇళ్లను, పేదవారికి ఇవ్వాల్సిన ఇళ్లను వేరే ఊరి నుంచి వచ్చిన వాళ్లకు అమ్ముకోవడం జరిగింది. ఈ స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను కూడా అమ్ముకున్నారు. ఇప్పటికైనా స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనలో జరిగిన అక్రమాలు, అధికారుల దుర్వినియోగం, ఇళ్ల కేటాయింపులపై జరిగిన అక్రమాల మీద, స్కీము నిధులను మళ్లించిన విషయం మీద వెంటనే పారదర్శకతతో సత్వర విచారణ చేపట్టే హైలెవల్ కమిటీని వేసి మూడున్నర సంవత్సరాల్లో జరిగిన దానితోబాటు పది సంవత్సరాల పరిపాలన మీద కూడా ఎంక్వైరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ పి.నారాయణ: అధ్యక్షా, సభ్యులు ఇంకా కొన్ని నిధులు ఇవ్వాలని అడిగారు. దాన్ని ఖచ్చితంగా పరిశీలిస్తాము. రెండవ అంశం ఈ స్పెషల్ ఆఫీసర్ల పీరియడ్‌లో జరిగిన అవకతవకల మీద ఒక ఎంక్వైరీ కమిటీని వేసి తగు నిర్ణయం తీసుకుంటాము.

**ప్రశ్న నెం.197 (108) శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (మంగళగిరి), ఎం.ఎల్.ఏ.,**

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) మంగళగిరి ప్రాంతంలో చేనేత క్లస్టర్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద వుందా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) ఎప్పటిలోగా దీనిని ఏర్పాటు చేయడమవుతుంది?

వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం))ః

అ) అవునండీ.

ఆ) 2012-13 సంవత్సరంలో ప్రకాశం, గుంటూరు జిల్లాలకు వర్తింపచేస్తూ కేంద్ర ప్రభుత్వం ఒక మెగా చేనేత క్లస్టర్‌ను మంజూరు చేసి, ఈ జిల్లాలలోని చీరాల, బాపట్ల, మరియు మంగళగిరి ప్రాంతాలను మొత్తం రూ.80.96 కోట్ల వ్యయంతో సమగ్ర చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకం (సిహెచ్‌డిఎస్) క్రింద వర్తింప చేయడమవుతుంది.

దీనికి అదనంగా, 2009-10 సంవత్సరంలో మంగళగిరి వద్ద రూ.53.55 లక్షల వ్యయంతో ఒక చిన్న చేనేత క్లస్టర్‌ను కూడా మంజూరు చేయడమయింది.

ఇ) ఈ ప్రాజెక్టును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రారంభించి, 5 సంవత్సరాల కాలవ్యవధిలోపు అంటే 2018-19 సంవత్సరం చివరి నాటికి పూర్తిగా అమలుపరచడమవుతుంది.

శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డి (మంగళగిరి)ః అధ్యక్షా, మంత్రి గారి సమాధానం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాను. అయితే 2009వ సంవత్సరంలో దివంగత నేత రాజశేఖర్ రెడ్డి గారి కృషి వలన ఈ క్లస్టర్ వచ్చింది. ప్రస్తుతం ఇది చిన్న క్లస్టర్ అవడం వలన కేటాయించిన రూ53,55,000/- చాలా తక్కువ మొత్తం కాబట్టి దానిని పెంచమని కోరుతున్నాను. మంగళగిరిలో అత్యధికంగా చేనేత శ్రామిక వర్గాల వాళ్లున్నారు. 2001వ సంవత్సరానికి ముందు సుమారుగా 15,000 మంది నేతన్నలు ఉంటే ఈరోజున ఆ సంఖ్య 2000 కి పడిపోయింది. అన్ని రకాలుగా నేతన్నలు దగాపడుతున్నారు. ముడిసరుకుల రేట్లు పెరిగిపోయాయి. గిట్టుబాటు ధర రావడం లేదు. అనేక వ్యాధులకు గురవుతున్నారు. ఏ మాత్రం వారి మీద శ్రద్ధ

పెట్టడం లేదు. అంతేకాకుండా ఏదైతే తెలుగుదేశం పార్టీ 20 శాతం సబ్సిడీ మీద ముడి సరుకుని సప్లై చేస్తామని చెప్పారో దానిని వెంటనే అమలు చేయమని తమరి ద్వారా కోరుతున్నాను. తమ మేనిఫెస్టోలో పెట్టినట్లుగా ప్రస్తుతం చేనేత వర్గాల వారు బిసి.బి లో ఉన్నారు వారిని బిసి.ఎలో చేర్చే విధంగా తగు చర్యలు చేపట్టమని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః అధ్యక్షా, చాలా దురదృష్టం. 2009-10వ సంవత్సరంలో క్లస్టర్ ఏర్పాటు చేసినా నిధులు రిలీజ్ కాకపోవడం చాలా దురదృష్టకరం. ప్రస్తుతం రూ.10,00,000/- ఆ క్లస్టర్ కోసం నిధులు విడుదల చేయడం జరిగింది. ప్రస్తుతం ఏదైతే మెగా క్లస్టర్ వస్తుందో ఖచ్చితంగా అక్కడున్న చేనేత కార్మికులకు పూర్తి స్థాయి సహకారం అందుతుంది. అదే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావలసిన అన్ని రాయితీలు కూడా పూర్తి స్థాయిలో చేనేత కార్మికులకు అందే విధంగా మేము చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను.

**ప్రశ్న నెం.59 (109) శ్రీ రాజగోపాల్ శ్రీరామ్ (జగ్గయ్యపేట), ఎం.ఎల్.ఎ.,**

**గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;**

అ) జగ్గయ్యపేట నియోజక వర్గంలోని ధన్‌బోదను బౌద్ధ పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం గుర్తించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి ;

ఇ) కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి?

**(గౌరవ ముఖ్యమంత్రి గారికి బదులుగా) గౌరవనీయులైన కార్మిక, ఉపాధికల్పన శాఖా మంత్రి (శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి) )ః**

అ) అవునండీ.

ఆ) త్రవ్వకాలలో సమర్పిత స్తూపాలు, చైత్రాలు, సంఘారామాలు బయటపడ్డాయి. పిలాస్టర్లపై ఉన్న నిర్మాణ కళ బర్‌హత్ శిల్పకళ, అమరావతి పురాతన శిల్పాల శైలిని ప్రతిబింబిస్తుంది.

ఇ) ఈ స్థలానికి తగిన అప్రోచ్, డైమండ్‌మెష్ ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయడమయింది. త్రాగునీరు, సిమెంటు బల్లలు, శిల్పకళ షెడ్స్, ల్యాండ్ స్కేపింగ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను భారతీయ పురావస్తు సర్వే శాఖ పరిశీలిస్తున్నది.

...

మిస్టర్ స్పీకర్ : శ్రీ రాం రాజగోపాల్ గారు..

శ్రీ శ్రీరాం రాజగోపాల్ (జగ్గయ్యపేట): అధ్యక్షా, ఏదైతే జగ్గయ్యపేటలో ధన్‌బోద అని పిలువబడే బౌద్ధ స్థూపం ఉందో ఇది 1882లో జాన్ బార్గెట్ అనే పురావస్తు శాస్త్రవేత్త త్రవ్వకాల్లో బయటపడింది. ఈ త్రవ్వకాల్లో మౌర్య యుగం నాటి బ్రహ్మీలిపిలో వ్రాయబడిన శాసనం బయటపడింది. ఇది క్రీస్తు శకం 2వ శవతాబ్దికి చెందిన బౌద్ధ స్థూపం. ఇక్ష్వాకుల కాలంనాటి శాసనం క్రీస్తు శకం 2వ శతాబ్దంలో ఒకటి బయటపడింది. అదే విధంగా 6వ శతాబ్దానికి చెందిన బుద్ధ ప్రతిమ కూడా ఒకటి బయటపడింది. ఇది జగ్గయ్యపేట బౌద్ధ క్షేత్రం 1వ శతాబ్దం నుండి 6వ శతాబ్దం వరకు ఎంతో వైభవంగా విరాజిల్లింది. బౌద్ధ మతుస్తులకు ఇది ఒక తీర్థ క్షేత్రంగా ఉండింది. నేను ప్రభుత్వాన్ని ఒకటే కోరుతున్నాను. ఏదైతే ఈ బౌద్ధ క్షేత్రం ఉందో దీనిని అభివృద్ధి చేసేందుకు నిధులు ఇవ్వమని కోరుతున్నాను. ఎందుకంటే ఈ సమాజంలో అభివృద్ధి ఒకటే కాదు, మానవతా విలువలు పెరగాలి. బౌద్ధుల జీవిత చరిత్ర సమాజానికి తెలవాల్సి ఉంది.

ఆనాడు ఎన్‌టి.రామారావు గారు కూడా హుస్సేన్ సాగర్‌లో గౌతమ బుద్ధుని విగ్రహం ప్రతిష్ట చేశారు. అదే విధంగా ఈనాడు మా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా సమాజంలో మానవతా విలువలు పెరగాలని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నారు. మన ఎడ్యుకేషన్ మంత్రి శ్రీ జి.శ్రీనివాసరావు గారు కూడా మాట్లాడుతూ, విద్యార్థులకు పాఠ్యాంశాల్లో కూడా మానవతా విలువలు పెంపొందించే విధంగా పాఠ్యాంశాలు చేర్చాలని చెబుతున్నారు. కాబట్టి ఖచ్చితంగా ఆనాడు గౌతమ బుద్ధుడు సమాజంలో అశాంతి, దుఖం, అసమానతలకు కారణాలేమిటని కుటుంబ సభ్యులను, రాజ్యాన్ని, తన ఆస్తులను వదిలేసి దేశ పర్యటన చేశారు. మానవతా విలువలు పెంపొందించుకోడానికి బౌద్ధ క్షేత్రాలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కాబట్టి బౌద్ధ క్షేత్రాల అభివృద్ధికి నిధులు ఇవ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : సూర్యారావు గారు..

శ్రీ జి.సూర్యారావు (రాజోలు) : స్పీకర్ సార్, కృష్ణాజిల్లా జగ్గయ్యపేట ధన్‌బోద అనే గ్రామంలో వెలసిన బౌద్ధ క్షేత్రాన్ని నేను కూడా సందర్శించాను. తరువాత నేను అనాటి రెవిన్యూ అధికారులకు సూచనలు ఇవ్వగా ఫెన్సింగ్ నిర్మించారు. భారతదేశానికి ఏదైనా వారసత్వమే ఉందంటే అది బౌద్ధమే. బౌద్ధ ధర్మమే అవుతోంది. ఈరోజుకీ ఒక బలీయమైన

దేశంగా ప్రపంచంలో భారతదేశం ఉండడానికి కారణం బౌద్ధ ధర్మం ఈ దేశంలో పుట్టిన ధర్మం కాబట్టే. ఇక్కడే కాదు అనేక జిల్లాలో నదీ పరివాహక ప్రాంతాల్లో కానీ, సముద్ర తీర ప్రాంతాల్లో కానీ ప్రతి 8 మైళ్లకు ఒక బౌద్ధారామం ఉంది. దయచేసి ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి గారిని నేను కోరేదేమనగా ఈ ధర్మాన్ని మనం పరిరక్షించుకోవాలి. కనీసం విశాఖపట్నంలో కానీ, తూర్పుగోదావరి జిల్లాలో కానీ, తూర్పుగోదావరి జిల్లాలో తునిలో ఫైనాన్స్ మినిష్టర్ గారి గ్రామానికి దగ్గరలోనే ఈ మధ్య కాలంలో రెండు ఆరామాలు బయటపడ్డాయి.

ఏదైతే క్రీస్తు పుట్టక మునుపే భారతదేశానికి, మానవ సమాజానికి ఒక సమతా వాదాన్ని దయ, శీల, కరుణ, అనేటువంటి గొప్ప ధర్మంతో మానవునికి అవసరమైన ప్రత్యేక గౌరవం తీసుకురావడం కోసం, అనేక రుగ్మతలనుండి మానవుడు ప్రశాంతంగా జీవించడం కోసం, ఆయన చూపబడిన మార్గమే బౌద్ధ మార్గం. భారతదేశంలో పుట్టిన ఈ బౌద్ధ ధర్మం ప్రపంచ వ్యాప్తంగా సుమారు 70,80 దేశాల్లో వ్యాపించి ఉంది. అందుచే నేను కోరేదేమనగా, ఆంధ్రప్రదేశ్‌లోని 13జిల్లాల్లో బౌద్ధారామాలున్నట్లు బయటపడుతున్నాయి. ఇవి అన్యాక్రాంతాలు అయిపోతున్నాయి. కొన్ని ప్రాంతాలు నిర్వీర్యంగా ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం ప్రత్యేకమైన శ్రద్ధ చూపించి, కావల్సిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేయడమే కాకుండా పర్యాటక కేంద్రాలుగా చేపట్టాలి. తద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. ఎప్పుడో ఆనాడు గౌతమ బుద్ధుడు బీహార్ రాష్ట్రంలో ఉన్నటువంటి బుద్ధగయ నుండి బయలుదేరారు. విశాఖపట్నంలో ఉన్న కొండలు చూస్తే దుఖః వేస్తుంది. ఆ కొండలు వేలాది మంది బౌద్ధ భిక్షువులు నివశించి, పూజలు చేసుకున్నటువంటి కొండలు నిర్వీర్యం అయిపోయాయి. వీటన్నింటినీ పరిరక్షించాలి.

( గౌరవ సభాపతి బెల్ వినిపించారు.)

శ్రీ కె.అచ్చన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, ధన్‌బోదగా పిలువబడే జగ్గయ్యపేటలోని బౌద్ధ స్థూపం పురావస్తుశాఖ పరిధిలో ఉంది. హైదరాబాద్‌లో ఆ శాఖ కార్యాలయం ఉంది. ఇక్కడ త్రవ్వకాల్లో బయటపడిన అనేక స్థూపాలు కానీ, చైత్యాలు కానీ, విహారాలు కానీ, ఇవన్నీ కూడా అమరావతిలో ఉన్నటువంటి శిల్పకళలను పోలి ఉన్నటువంటి పరిస్థితి మా దృష్టికి వచ్చింది. అందుకే దీనిని కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న పురావస్తు శాఖకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఒక లేఖ కూడా రాసి దీనికి అవసరమైన సౌకర్యాలన్నీ కూడా సమకూర్చి దీనిని వెలుగులోకి తీసుకురావాలనే ప్రయత్నం చేస్తున్నాం.

బౌద్ధ క్షేత్రాలు గురించి చాలామంది సభ్యులు, చాలా విషయాలు చెప్పారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బౌద్ధ క్షేత్రాలను చాలా వరకు గుర్తించింది. ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందిన బౌద్ధ క్షేత్రం అమరావతిలో ఉంది. మొన్ననే తూర్పుగోదావరి జిల్లా తునిలో బౌద్ధ క్షేత్రాలు బయటపడ్డాయి. శ్రీకాకుళం జిల్లా సాలెహుండంలో కూడా బౌద్ధ క్షేత్రాలు బయటపడ్డాయి. ఈ

రాష్ట్రంలో ఎక్కడెక్కడైతే బౌద్ధ క్షేత్రాలున్నాయో వీటిని రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాలు కలిసి సంఘంగా ఏర్పడి అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ ఆలోచన. ఆంధ్రప్రదేశ్ ఒక మెయిన్ టూరిజం స్పాట్‌గా తయారు చేయాలనేదే ముఖ్యమంత్రి గారి ఆలోచన. ఇది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పనిసరిగా వీలైనంత త్వరలో గుర్తించిన బౌద్ధ క్షేత్రాలన్నీ కూడా పర్యాటకుల్ని ఆకర్షించే విధంగా, ఈ పురావస్తు విషయాలన్నీ ప్రజానీకానికి తెలియచేసే విధంగా ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు చేస్తుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

**MR.SPEAKER : Question No.248. Minister for Rural Development and Housing.**

**ప్రశ్ననెంబరు : 248 (110).**

**శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి (చంద్రగిరి) ఎమ్మెల్యే.**

**గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.**

ఎ) చంద్రగిరి అసెంబ్లీ నియోకవర్గం, తిరుపతి గ్రామీణ మండలంలోని దామినేడు, ఆవిలాలలో రాజీవ్ స్వగృహ పథకం క్రింద బహుళ అంతస్తుల గృహ సముదాయాలలో నిర్మించిన ప్లాట్ల సంఖ్య ఎంత.

బి) అయితే వాటిలో కేటాయించిన ప్లాట్ల సంఖ్య, ఇంకా కేటాయించవలసి వున్న ప్లాట్ల సంఖ్య ఎంత?

సి) తిరుపతి గ్రామీణ మండలంలో గృహాలు లేని వారికి మిగిలిన ప్లాట్లను కేటాయించడానికి ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదనలు ఉన్నాయా?

డి ) అయితే, ఆ వివరాలేమిటి ?

**గ్రామీణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి ( శ్రీమతి కె.మృణాళిని (చీపురుపల్లి)) గారి సమాధానం.**

ఎ) రాజీవ్ స్వగృహ పథకం క్రింద ఎటువంటి ప్రాజెక్టును చేపట్టలేదు. రాజీవ్ గృహకల్ప పథకం, పట్టణ శాశ్వత గృహ పథకం క్రింద రామినేడు, ఆవిలాల గ్రామాలలోని గృహాలను ఏపిఎస్‌హెచ్‌సిఎల్ ద్వారా నిర్మించడమయింది. ఆ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

i) ఆవిలాల గ్రామంలో 2005-06 సంవత్సరంలో రాజీవ్ గృహకల్ప పథకం క్రింద (జి+3) నమూనాలో (13 బ్లాకులు) 416 ప్లాట్లు.

ii ) తిరుపతి గ్రామీణ మండలం, దామినేడు గ్రామంలో 2004-05, 2005-06 సంవత్సరాలలో పట్టణ శాశ్వత గృహ పథకం క్రింద (జి+2) నమూనాలో (33 బ్లాకులు) 1980 ప్లాట్లు.

బి) మొత్తం 2396 ప్లాట్లను దామినేడు, ఆవిలాల గ్రామంలోని లబ్ధిదారులకు కేటాయించడమయింది.

సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

డి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ ః చెవిరెడ్డి భాస్కర రెడ్డి గారు..

శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి (చంద్రగిరి) ః అధ్యక్షా, నాకు మూడు నిమిషాలు సమయం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఇది ఒకటే నా చివరి ప్రశ్న. మంత్రి గారు చెప్పింది, వాస్తవ దూరం, అధ్యక్షా. 2010 నుండి ఇప్పటికి ఐహెచ్ఎస్డిపి. కింద కానీ, యుపిహెచ్. కింద కానీ, డిఎస్యుపి. కింద కానీ, 9408 ఇళ్లు శాంక్షన్ అయ్యాయి. యుపిహెచ్. కింద 1992 లో పూర్తి అయినవి వదలిపెడితే, మిగిలిన 8416 ఇళ్లలో ఇప్పటికి పూర్తి చేసింది కేవలం 320 ఇళ్లే. 200 ఇళ్లు అలాగే బ్యాలెన్స్ ఉన్నాయి. ఫినిషింగ్ స్టేజ్‌లో 4008 ఇళ్లు ఉన్నాయి. ప్లింత్ బీమ్ లెవెల్ కానీ, గ్రౌండ్ లెవెల్, ఫస్ట్ ఫ్లోర్ లెవెల్ కానీ, సెకండ్ ఫ్లోర్ లెవెల్ కానీ, 4408 ఇళ్లు ఉన్నాయి.

అయితే ఈ ఫండ్స్ నాలుగు రకాలుగా తీసుకుంటారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, జెఎన్‌యుఆర్ఎం. కింద కానీ, ఇందిరమ్మ స్కీమ్ కింద కానీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కింద కానీ, బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ కానీ తీసుకుంటారు. ఈ బెనిఫిషరీ కాంట్రిబ్యూషన్ కింద రూ.14000 బెనిఫిషరీస్ చెల్లిస్తారు, ఆవిధంగా గవర్నమెంట్‌కు కట్టేది 4,724 మంది. రూ.14000 లెక్కన రూ.4,38,00,000 ఇప్పటికే కట్టారు. అయితే వారికి అలాట్ చేసింది 320 ఇళ్లు మాత్రమే. అయితే మిగిలిన సుమారు 4600 మంది గవర్నమెంట్‌కు రూ.14000 లెక్కన కట్టి రోడ్లపై తిరుగుతున్నారు. ఇది గత కిరణ్ కుమార్‌రెడ్డి గారి ప్రభుత్వం 2010 నుండి చేసిన నిర్లక్ష్యం వలన 4600 మంది రోడ్లపై తిరుగుతున్నారు..

...

రూ.121.63 కోట్లతో పూర్తికావలసిన ఇళ్లు కొత్త SSR ప్రకారం రూ.261.98 కోట్లతో చేయవలసి వస్తోంది. కేంద్ర ప్రభుత్వం JNNURM Scheme కింద మన రాష్ట్రానికి గ్రాంటు ఇస్తుంది. మార్చి 31వ తేదీ లోగా, కనీసం 25 శాతం అయినా ఇళ్లను పూర్తిచేయకపోతే, కేంద్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయదు. ఇంకా కేంద్ర ప్రభుత్వం విడుదల చేయవలసింది సుమారు రూ.70 కోట్ల వరకు ఉంది. కాబట్టి, కనీసం 25 శాతం అయినా ఇళ్లను పూర్తి చేయకపోతే కేంద్రప్రభుత్వం నుంచి రాబోయే నిధులు ఆగిపోతాయి. రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా వచ్చే నష్టం ఏమిటి అంటే కొత్త SSR తోపాటు ఖర్చు పెరుగుతుంది.

ఇక్కడ ఇంకో సమస్య ఉంది. తిరుపతి మునిసిపాలిటీకి సంబంధించిన వాళ్లందర్నీ తీసుకొచ్చి చంద్రగిరి నియోజకవర్గంలో 9000 మందికి ఇళ్లు కట్టారు. ఇక్కడ సమస్య ఏంటంటే మునిసిపల్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఈ ఇళ్ళు కట్టే విషయమై దృష్టి పెట్టట్లేదు. మేం చేయాలంటే మాకు ఏవిధమైన హక్కూ లేదు. వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్, సివరేజ్ మరియ పైపులైను, లైటింగ్ మరియు రోడ్సులో ఏం అభివృద్ధి చేయాలన్నా మాకు హక్కులేదు కాబట్టి, మేం చేయలేం. మున్సిపాల్టీవాళ్లేమో దృష్టి పెట్టరు.

మిస్టర్ స్పీకర్ః దయచేసి పూర్తి చేయండి. క్వశ్చన్‌కి పరిమితమై మాట్లాడండి.

శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (చంద్రగిరి)ః అధ్యక్షా, ప్రభుత్వానికి ఒకటే చెబుతున్నాను. 25 శాతం వర్క్ అయినా వెంటనే శాంక్షన్ చేసి, పూర్తి చేసినట్లయితే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయి. వాళ్లు ఇళ్లలోకి చేరతారు.

ఇంకో విషయం ఏమంటే, ఆ ఇళ్ల కోసం సంవత్సరానికి కేటాయించిన మెయింటెనెన్స్ నిధులను, సంబంధిత పంచాయతీలకు అప్పగిస్తే, ఆ పంచాయతీలే ఆ ఇళ్ల మెయింటెనెన్స్‌ను నిర్వహించుకుంటాయి. అక్కడ ఇళ్లు కట్టడం వలన, వారంతా చంద్రగిరి నియోజకవర్గంలో ఓటర్లుగా వచ్చారు. ఓట్లు మాకేస్తున్నారు. 'మీరు ఓట్లు వేయించుకున్నారు కాబట్టి, డెవలప్‌మెంట్ చేయండి' అని ప్రజలు మమ్మల్ని అడుగుతున్నారు. కానీ, మాకేవిధమైన హక్కు లేదు.

మిస్టర్ స్పీకర్ః వెంకటరమణ గారు.

శ్రీ ఎం. వెంకటరమణ (తిరుపతి)ః అధ్యక్షా, 11,650 ఇళ్లు మంజూరయ్యాయి. ఇప్పటివరకూ 7,000 ఇళ్లు వాళ్లకు ఇవ్వడం జరిగింది. 8,000 ఇళ్లు ప్రభుత్వం మారిపోయిన దానివల్ల, ఆ ఇళ్లు పూర్తికాకుండా చివరిదశలో ఉన్నాయి. చాలా బాధాకరమైన విషయం. ఎందుకంటే వర్క్ 25 శాతం, 15 శాతం, 10 శాతం జరిగిపోతే..., అందరివి ఐరిస్ తీసుకుని..

ఫొటోలు కూడా తీశాం. డబ్బులు కట్టడమే ఉంది. అందరూ రెడీగా ఉన్నారు. ఈమధ్యనే గౌరవ మున్సిపల్ శాఖా మంత్రిగారు శ్రీ పి. నారాయణగారిని అడగటం జరిగింది. మీటింగ్ పెట్టుకోవడం, అన్నీ ఫైనల్ చేసి, ఈరోజు చెక్కును కూడా ఇస్తామన్నారు. 'కొత్త రేట్లు వచ్చాయి కాబట్టి, పాత వాటి అన్నిటికీ కూడా పాత రేటు ప్రకారం కాంట్రాక్టర్లకు బిల్లులు అన్నీ సెటిల్ చేసి, కొత్తగా టెండర్లు పిలిచి, ఆరు నెలల లోపు పూర్తి చేయాలి' అని గౌరవ మంత్రిగారు చెప్పారు. దీనిని అమలుపరచేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలి. లేకపోతే అక్కడున్న ఇళ్లన్నీ పాడుబడిపోతాయి. ఇప్పటికే ఇళ్ళకు అమర్చిన కమ్ములు కూడా కోసుకుని వెళ్లిపోతున్నారు.

అక్కడ ఏమీ వసతులు లేవని గౌరవ సభ్యులు (శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి) చెబుతున్నారు. మునిసిపల్ కార్పోరేషన్ నుంచి వెళ్లినవారికే అక్కడ ఇళ్లు ఇచ్చారు. కాబట్టి, అక్కడ ఈరోజుకి కూడా త్రాగునీరు, స్కూలు, రేషన్ అన్నీ కూడా మునిసిపల్ కార్పోరేషన్ ద్వారానే ఇస్తున్నాం. ఖచ్చితంగా బాగా జరుగుతున్నాయి. తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి ఆదేశాలు ఇచ్చి, 6 నెలల లోపు ఇళ్ళను పూర్తి చేయించేవిధంగా చర్యలు తీసుకున్నట్లయితే 8,000 మందికి ఆశ్రయం కల్పించినవాళ్లమవుతాం.

(సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (మైకు లేకుండా) చంద్రగిరి నియోజకవర్గంలో డ్రయినేజ్ వాటరు రోడ్డు మీదకు వస్తుందని ప్రస్తావించారు)

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ గారు.

శ్రీమతి కె. మృణాళిని (చీపురుపల్లి): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిగారు మాకు అడిగిన ప్రశ్న ఏంటంటే, తిరుపతి రూరల్ మండలం, చంద్రగిరి అసెంబ్లీ నియోజకవర్గంలోని దామినేడు, ఆవిలాల గ్రామాల గురించి అడిగారు. ఇప్పుడు సభలో ప్రస్తుతిస్తున్నది ఏమంటే మున్సిపల్ కార్పోరేషన్‌లో JNNURM కింద కట్టిన ఇళ్ల గురించి. సభ్యులు అడిగే ప్రశ్నకు, ఇప్పుడు సభలో అడుగుతున్నదానికి సంబంధం లేదు.

సభ్యులు అడిగిన ప్రశ్నలో దామినేడు, ఆవిలాల గ్రామాలలో ఇళ్లను పూర్తి చేశాం. అదేవిధంగా మౌలికసదుపాయాలు కూడా పూర్తి చేయడం జరిగింది.

## స్వల్ప వ్యవధి ప్రశ్నలు

**MR.SPEAKER: Short Note Question No.110- A, Minister for Rural Development.**

**స్వల్ప వ్యవధి ప్రశ్న నెం. 110-ఎ (1)**

**సర్వశ్రీ / శ్రీమతి**
**కొల్లా లలిత కుమారి (శృంగవరపుకోట), ఎం.ఎల్.ఎ.**

అ) రాష్ట్రంలో వెనుకబడిన రీజియన్ గ్రాంటు నిధి క్రింద వర్తింపు చేసిన జిల్లాలు ఎన్ని?

ఆ) బిఆర్‌జిఎఫ్‌లో నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా?

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

**పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖా మంత్రి శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడుః**

అ) (1) అనంతపురము, (2) చిత్తూరు, (3) వైఎస్ఆర్ కడప, (4) విజయనగరం జిల్లాలు ఎంపిక చేయబడ్డాయి.

ఆ) లేదండీ.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్ః కొల్లా లలిత కుమారి గారు.

శ్రీమతి కొల్లా లలిత కుమారి (శృంగవరపుకోట)ః ధన్యవాదాలు అధ్యక్షా. గౌరవ సభాపతికి, గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ సభ్యులందరకూ నమస్కరిస్తూ, మంత్రిగారిచ్చిన సమాధానంలో అనంతపురం, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, విజయనగరం జిల్లాలు వెనకబడిన జిల్లాలుగా చెప్పడం జరిగింది. ఇంకా అనేక జిల్లాలు వెనకబడిన జిల్లాలుగా ఉన్న మాట వాస్తవం. మరీ ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా కూడా వెనకబడిన జిల్లానే. వెనకబడిన జిల్లాలుగా ఇంకా వేరే జిల్లాలను ఏమైనా గుర్తించారా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. వాటిని కూడా వెనకబడిన జిల్లాల్లో చేర్చే విధంగా ఏమైనా చర్యలు తీసుకొంటున్నారా అని సభ ద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను?

అదేవిధంగా, వెనకబడిన జిల్లాల్లో గ్రామీణాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కేటాయించిన బిఆర్‌జిఎఫ్‌లో నిధుల వినియోగంలో గత ప్రభుత్వంలో, గత పది సంవత్సరాల్లో అవకతవకలు జరిగాయన్నది వాస్తవం. మరీ ముఖ్యంగా వెనకబడిన విజయనగరం జిల్లాలో ప్రజలంతా వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్నారు. మరి అటువంటి జిల్లాలో జరిగిన అవకతవకల

గురించి ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా కూడా, అప్పటి ప్రభుత్వం ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. కాబట్టి, ఇప్పుడు వెంటనే చర్యలు తీసుకుని, దోషులను శిక్షించి, రికవరీ చేయించి, గ్రామీణాభివృద్ధికి సహకరించాలని గౌరవ మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిస్టర్ గారూ.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం) ః అధ్యక్షా, ఈ బిఆర్‌జిఎఫ్ నిధులు కేంద్ర ప్రభుత్వం నుంచి రావడం జరిగింది. దీనిని 2006-2007వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేయడం జరిగింది. కేంద్రంలో ఉన్న ప్రణాళికా సంఘం దేశంలో ఉన్న వెనకబడిన జిల్లాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం పెట్టడం జరిగింది. భారతదేశంలో 250 వెనకబడి ఉన్న జిల్లాలను ఎంపిక చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాలుగు జిల్లాలను వెనకబడిన జిల్లాలుగా గుర్తించడం జరిగింది. వీటిలో అనంతపురము, చిత్తూరు, వైఎస్‌ఆర్ కడప, విజయనగరం జిల్లాలు ఉన్నాయి. ఈ బిఆర్‌జిఎఫ్ నిధుల ద్వారా వెనుకబడిన జిల్లాలను, అభివృద్ధి చెందిన జిల్లాలతో సమానంగా అభివృద్ధిచేయాలనేది కేంద్ర ప్రభుత్వం యొక్క ముఖ్యోద్దేశం.

అదేవిధంగా, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్ మొదలగు స్థానిక సంస్థలు, వాటి పరిధిలో ఒక ప్రణాళికను రూపొందించి, ఆ ప్రణాళిక ద్వారా ఆయా జిల్లాలలో ఈ బిఆర్‌జిఎఫ్ నిధులను ఖర్చు పెట్టి, అభివృద్ధి చేయాలి. ముఖ్యంగా ఈ నిధుల ద్వారా రోడ్లు వేయడం, శానిటేషన్‌కి సంబంధించిన పనులు, అంగన్‌వాడీ భవనాలు, అదనపు క్లాసు రూమ్‌లు, పంచాయతీ భవనాలు మొదలగు పనులను చేపట్టి, వెనకబడిన జిల్లాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగింది.

2013-2014 సంవత్సరంలో ఈ వెనకబడిన నాలుగు (అనంతపురం, చిత్తూరు, వైఎస్‌ఆర్ కడప, విజయనగరం) జిల్లాలకు సుమారు రూ.114 కోట్లు మంజూరు చేయడం జరిగింది. 2014-2015వ సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున కేంద్ర ప్రభుత్వానికి రూ.132 కోట్లు విడుదల చేయమని ప్రతిపాదనలు పంపించడం జరిగింది.

...

ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం ఆటోమేటిక్‌గా శాంక్షన్ చేస్తుంది. అయితే ఈ గ్రాంటును గ్రామ పంచాయతీలకు 50శాతం, మండల పరిషత్‌లకు 30శాతం, జిల్లా పరిషత్‌లకు 20శాతం చొప్పున ఇస్తాం. వారి వారి ప్రాంతాల్లో, వారి ప్రణాళికల ప్రకారం ఈ నిధులను ఖర్చు చేయాల్సి ఉంటుంది.

ఈ నిధుల వినియోగంలో అవకతవకలు జరగకుండా, నిధులను దుర్వినియోగం చేయకుండా, ప్రతీ జిల్లాలో లోకల్ ఫండ్ ఆడిటర్ ద్వారా ఆడిట్ చేయిస్తున్నాం. నేను మంత్రిని అయ్యాక సోషల్ ఆడిట్‌ను కూడా చేయించి, వాటిలో ఏవైనా అవకతవకలు, దుర్వినియోగం జరిగితే, తగువిధమైన చర్యలు తీసుకొంటాం.

అదేవిధంగా, ఇందాక గౌరవ సభ్యులు (శ్రీమతి కొల్లా లలిత కుమారి) కొన్ని జిల్లాల్లో నిధులు దుర్వినియోగం అయ్యాయని చెప్పారు. అవి మా దృష్టికి రాలేదు. ప్రత్యేకంగా మీరేమైనా వాటి వివరాలు ఇచ్చినట్లయితే, దానిమీద విజిలెన్స్ ఎంక్వైరీ చేయిస్తాం.

ఈ సంవత్సరం మరో ప్రపోజల్ పెట్టాం. ఈ నాలుగు జిల్లాలతోపాటు శ్రీకాకుళం, విశాఖపట్టణం, కర్నూలు జిల్లాలని కూడా వెనకబడిన జిల్లాలుగా ఎంపిక చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. అంతేగాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏజెన్సీ ప్రాంతాలలో ఉన్న అన్ని మండలాలను ఈ వెనకబడిన ప్రాంతాలుగా గుర్తించాలని కోరడం జరిగింది.

**MR. SPEAKER: Question No.110 - Minister for Backward Welfare & Handlooms**

**సర్వశ్రీ / శ్రీమతిఆర్.కె. రోజా (నగరి) – ఎం.ఎల్.ఎ.**

అ) ఒక మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి హామీ లేకుండా రూ. 1,00,000/-ల రుణాన్ని మంజూరు చేయడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?

ఆ) అయితే, ఎప్పటిలోగా దీనిని అమలు చేయడమవుతుంది?

**<u>వెనుకబడిన తరగతుల సంక్షేమం, చేనేత, జౌళి శాఖా మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం):</u>**

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

మిస్టర్ స్పీకర్: రోజా గారు.

శ్రీమతి ఆర్.కె.రోజా (నగరి): అధ్యక్షా, 'ఒక మగ్గం ఉన్న ప్రతి చేనేత కార్మికుని కుటుంబానికి హామీ లేకుండా రూ. 1,00,000/-ల రుణాన్ని మంజూరు చేయడానికి ఏదైనా

ప్రతిపాదన ఉన్నదా' అంటే, 'లేదు' అని గౌరవ మంత్రిగారు చెప్పారు. ఇది చాలా బాధాకరం. ఎందుకంటే మన రాష్ట్రంలో ప్రజలు వ్యవసాయం తర్వాత చేనేత రంగంమీదే ఎక్కువగా ఆధారపడతారు. అలాంటి వాళ్లని ఆదుకోవలసిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉంటుంది. ఈరోజు మనం మహాత్మాగాంధీ గారి గురించి గొప్పగా చెప్పుకొంటాం. అధికారపార్టీ, వారి బడ్జెట్‌లో కూడా గాంధీగారి గురించి మెన్షన్ చేయడం జరిగింది. 'తినటం అయినా మానేస్తాను గానీ, రాట్నం తిప్పటం మాత్రం మానను' అని గాంధీగారు ఎప్పుడూ చెప్పేవారు. ప్రతీ ఒక్కరూ కూడా చేనేత బట్టలు ధరించాలి, చేనేతను అందరూ అభివృద్ధి పథంవైపు నడిపించాలనేది గాంధీగారి ఆశ. చేనేతరంగాన్ని మనందరం గౌరవించి, చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి నుండి, వాళ్లు 'మేం చేనేత కార్మికులం' అని ధైర్యంగా చెప్పుకునే విధంగా, వాళ్ళని అభివృద్ధిపథంలో నడిపించినప్పుడే, మనం గాంధీగారికి నివాళి అర్పించినట్లవుతుంది. ఆవిధంగా ప్రభుత్వాలు ముందుకు నడవాలని కోరుకుంటున్నాను.

అదేవిధంగా, ఎన్నికల మానిఫెస్టోలో, 'చేనేత రుణాలను, పవర్‌లూం రుణాలను మాఫీ చేస్తామనీ; ప్రతీ సంవత్సరపు బడ్జెట్‌లో చేనేత కార్మికుల కోసం రూ.1000కోట్లుతో ప్రత్యేక నిధిని కేటాయిస్తామనీ; సగం ధరకే జనతా వస్త్రాలు, జనతా వస్త్రాల పునరుద్ధరణ గురించీ; చేనేత సొసైటీలకు 20శాతం రాయితీపై ముడిసరుకుల సరఫరా చేస్తామనీ; అలాగే ఒక్కొక్క చేనేత కుటుంబానికి రూ.1,00,000/-ల మేరకు సంస్థాగత రుణసౌకర్యం కలిపిస్తాం' అని చెప్పడం జరిగింది. కానీ ఈరోజు 'ష్యూరిటీ లేకుండా రుణం ఇవ్వటం కుదరదు' అంటే, ఆ చేనేత కార్మికులు ఏమవుతారో ఒకసారి ఆలోచించాలి.

కేంద్ర ప్రభుత్వ సహాయం క్రింద, గతంలో 2012-2013వ సంవత్సరానికి చూసుకుంటే, మన రాష్ట్రానికి రూ.8.90 కోట్లు మాత్రమే అందాయి. ఈ కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అన్ని రాష్ట్రాలు బాగానే అందుకున్నాయి. కానీ, ఆ విషయంలో మన రాష్ట్రం వెనుకబడిపోయింది. కాబట్టి ఇలాంటివి మళ్లీ జరగకుండా చేనేత కార్మికులని ఆదుకొనే ప్రయత్నం చేయమని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరు గారు.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం)ః అధ్యక్షా, రూ.1,00,000/- బ్యాంకు రుణం ష్యూరిటీ లేకుండా ఇవ్వాలనే ప్రతిపాదన ఉంది. అదే కాకుండా, చేనేత కార్మికులకు క్రెడిట్ కార్డు పథకం కూడా ఉంది. ఈ పథకం ద్వారా, దాదాపు రూ.2,00,000/- వరకు అత్యధిక రుణం మంజూరు చేయబడుతుంది. సరాసరిన రూ.30,000/-ల నుండి రూ.50,000/- ఒక కార్డుకు మంజూరు చేయబడుతుంది. అలాగే, 'చేనేత కార్మికుల పరపతి కార్డు' కాలపరిమితి కూడా 3సంవత్సరాలుంటుంది. దీని ద్వారా వాళ్ళు క్రెడిట్ తీసుకొని, దానిని తిరిగి చెల్లించుకుని,

దాన్ని కొనసాగించే పథకం కూడా ఉంది. ఇది కాకుండా స్టేట్ గవర్నమెంటు నుండి 20 శాతం సబ్సిడీపై యార్న్ పర్చేజ్ చేసి ఇవ్వడం జరుగుతుంది. అదేవిధంగా పావలా వడ్డీ, ట్రైనింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, నేత బజారులు వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుంది. మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ అంశాన్ని కూడా అంచెలంచెలుగా అమలు చేస్తూ వస్తున్నాం.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

ఈరోజున రైతు ఋణ మాఫీ, ఏదైతే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టామో, దానిని దశలవారీగా అమలుచేస్తూ వస్తున్నాం. ప్రజలకు మేము ఇచ్చినటువంటి ప్రతీ హామీని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు అమలు చేసి తీరుతారు. ఎన్నికలు జరిగి దాదాపుగా 80 రోజులవుతోంది. ఈ 80 రోజుల్లో రైతులను ఏవిధంగా ఆదుకోవాలని పూర్తి స్థాయిలో చర్చలు జరుపుతున్నాం. గౌరవ సభ్యుల సలహాలు తీసుకుని, చేనేత కార్మికుల కోసం అందరం కూడా కలిసి పనిచేద్దాం అని ఈ సందర్భంగా కోరుతున్నాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

**MR.SPEAKER : Please go back to your seats. Now, we will move Government Motions.**

**SRI K.ATCHENNAIDU (TEKKALI), MINISTER FOR LABOUR (on behalf of Chief Minister):Sir, with your permission, I beg to move :**

"That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Accounts for the year 2014-2015, in the manner required under Rule-250 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly".

SRI K.ATCHENNAIDU, MINISTER FOR LABOUR (on behalf of Chief Minister):Sir, with your permission, I beg to move :

"That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Estimates for the year 2014-2015, in the manner required under Rule 252 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly".

SRI K.ATCHENNAIDU, MINISTER FOR LABOUR (on behalf of Chief Minister): Sir, with your permission, I beg to move:

"That the Members of this House do proceed to elect 9 Members from among its Members as Members of the Committee on Public Undertakings for the year 2014-2015, in the manner required under Rule 255 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly".

Sri SIDDA RAGHAVA RAO (DARSI), MINISTER FOR TRANSPORT: Sir, with your permission, I beg to move:

"That the Members of this House do proceed to elect One Member to the reconstituted ZRUCC, Secunderabad of South Central Railway from among its Members as Member to serve on the Committee in the manner required under Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly".

MR.SPEAKER: Motions moved.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః జగన్ మోహన్ రెడ్డి గారు.

శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, నిన్న రూల్.నెం.344 ప్రకారం నోటీసు ఇచ్చాం. అప్పుడే, వివిధ వార్తాపత్రికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన రాజధాని విషయంగా, చంద్రబాబునాయుడు గారి ప్రకటనలను చదవడం జరిగింది. అష్టమి అట, నవమి, దశమి అట. దశమి రోజు ప్రకటన చేయబోతున్నారని కూడా వాటిలో చెప్పడం జరిగింది. శివరామకృష్ణన్ కమిటీ వారు రిపోర్టు ఇచ్చారు. మరి దానిమీద చర్చ జరగాలి. చర్చ కూడా జరగకుండా, అనౌన్స్‌మెంట్ చేసేస్తామని, ఆయన నోట్లో నుండి ఇటువంటి మాటలు వస్తూవుంటే, మరి చర్చ జరుపుతారా? చర్చ జరపరా?

(అధికారపక్ష సభ్యులచే అభ్యంతరం)

(పలువురు అధికారపక్ష సభ్యులు తమకు మైకు ఇవ్వవలసిందిగా కోరసాగారు)

శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు ఇస్తారా? ఇవ్వరా? ఎటువంటి చర్చ జరగకుండానే, మీరంతట మీరే ప్రకటనలు చేసేటట్లైతే, మరి అసెంబ్లీని మీరు ఎందుకు పెడుతున్నారో కూడా అర్థం కాని పరిస్థితుల్లో మేమున్నాము అధ్యక్షా, ఇప్పటికైనా కూడా కనీసం మేమిచ్చిన 344 నోటీసు మీద ఎప్పుడు చర్చ పెడతారో స్పష్టంగా చెప్పమని కోరుతున్నాము.

మిస్టర్ స్పీకర్‌: మినిస్టర్ అచ్చెన్నాయుడు గారు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, శాసనసభను గౌరవించాలి. శాసనసభ జరిగేటప్పుడు, ఏ నిర్ణయాలు కూడా బయటకు చెప్పకూడదని, శాసనసభ మీద గౌరవంతోనే శ్రీకృష్ణ కమిటీ మీద...

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

(కొందరు ప్రతిపక్ష సభ్యులు శ్రీకృష్ణ కమిటీ కాదు, శివరామకృష్ణన్ కమిటీ అనసాగారు)

మొన్న జరిగిన కేబినెట్‌లో చర్చించి, ఒక నిర్ణయానికి వచ్చాం. రేపు శాసనసభలో రిపోర్టు పెడతాం. దానిమీద ఇప్పటికే, షార్ట్ నోటీస్ క్వశ్చన్ కూడా వచ్చింది. దానిమీద చర్చలు జరిపి, శ్రీ చంద్రబాబునాయుడు గారు శాసనసభలో నిర్ణయాన్ని ప్రకటిస్తారు. పత్రికల్లో అదొచ్చింది, ఇదొచ్చింది అని చెప్పి, శాసనసభ సమయాన్ని వృథా చేయడం భావ్యం కాదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాన్ని, మేము ఎక్కడా కూడా ప్రటించలేదు. రేపు, శాసనసభలోనే గౌరవ ముఖ్యమంత్రిగారు సభాసమక్షంలో, శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు కూడా....

మిస్టర్ స్పీకర్‌: శివరామకృష్ణన్ కమిటీ...,

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): సారీ..., సారీ..., శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు కూడా సభలో పెట్టి, సభను కన్సిడరేషన్‌లోకి తీసుకునే, సభ్యులందరికీ తెలియజేయడం జరుగుతుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్ర ప్రజలు మాకు అధికారమిచ్చారు. ఏది, ఎలా చేయాలో సభ్యులను, సభను గౌరవంలోకి తీసుకొని, ప్రతిపక్ష సభ్యుల సలహాలను తీసుకొని రేపు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సభలో రాజధానిపై ఒక ప్రకటన చేస్తారని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: You listen to me. Here is an announcement.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః దశమి రోజున రాజధాని ప్రకటన చేస్తామంటున్న ఈ తరుణంలో చర్చకు ఎంత సమయం కేటాయిస్తున్నారో అర్థంకాని పరిస్థితులలో మేము ఉన్నాం. ముఖ్యమంత్రి గారు ముహూర్తం, సమయం నిర్ణయించారు. చర్చకు కొంత సమయం మాత్రమే కేటాయించి పేరుకు చర్చ జరిపించామని, దాన్ని దులిపేద్దామని చూస్తున్నారు. చర్చ ఎప్పుడు పెడుతున్నారు, ఎన్ని రోజులు, ఎంత సమయం కేటాయిస్తున్నారని అడుగుతున్నాను.

**MR.SPEAKER: Jagan Mohan Reddy garu, please listen to me. This was already proposed and tomorrow the Chief Minister is going to make a Statement on the Floor of the House.** చర్చకు ఎంత సమయం అవసరమవుతుందో అంత సమయం కేటాయిస్తారు, **depending upon the requirement. Please co-operate. Please be seated.**

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, శ్రీ చంద్రబాబు నాయడు గారు ప్రకటన చేసిన తరువాత చర్చకు అర్థం ఏముంది? చర్చ జరిగిన తరువాత ప్రకటన రావాలి కానీ ప్రకటన ఇచ్చిన తరువాత చర్చ ఎందుకు?

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ః దయచేసి కూర్చోండి. ఎజెండాపై మీరు (ప్రతిపక్ష పార్టీనుద్దేశించి) చర్చించవచ్చు కానీ ఎజెండాను మీరు నిర్ణయించరాదు. Now, do not decide the Agenda. As a Leader of the Opposition, you will get your opportunity. You are getting prejudiced. మీరు ముందుగా ఊహించుకోవడం ఎందుకు? ఎజెండా ఇలా ఉండాలని ఆజ్ఞాపించడం సరైనది కాదు. Please co-operate. Please listen. Do not decide the Agenda. As an Opposition Party Leader, you will get your opportunity. Please go back to your seats. Please go back to your seats.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, సభా నియమాలు తెలుసుకోవాలని సభ ప్రధాన ప్రతిపక్ష నాయకున్ని నేను కోరుతున్నాను. మొట్టమొదటిసారిగా శాసనసభకు ఎన్నికై, సభా నిబంధనలు తెలియకుండా మనసులో ఏదో ఊహించుకొని శాసనసభ సమయాన్ని వృథా చేయడం భావ్యం కాదు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

రేపు శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా శాసనసభలో రాష్ట్ర రాజధాని విషయమై ఒక ప్రకటన చేస్తారు. దానిపై మీరు (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) సలహాలిస్తే వాటిని పరిగణలో తీసుకుంటాం. మనస్సులో ఏదో ఊహించుకొని శాసనసభ సమయాన్ని వృథా చేయడం భావ్యం కాదు. సభా నియమాలు తెలియకుండా మట్లాడి సభ గౌరవాన్ని తగ్గించరాదని గౌరవ ప్రతిపక్ష నాయకున్ని కోరుతున్నాను. సభా నియమాలు తెలుసుకోవాలని, తెలియకపోతే పెద్దల వద్దకు వెళ్ళి తెలుసుకొని మాట్లాడితే సభ హుందాతనం పెరుగుతుంది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

శ్రీ జ్యోతుల నెహ్రూ (జగ్గంపేట): (మైక్ లేకుండా) అధ్యక్షా, మా నాయకుడికి సభా సాంప్రదాయాలు తెలుసు. మా నాయకుడిపై అవగాహన లేకుండా మంత్రి గారు మాట్లాడుతు న్నారు. నియమ నిబంధనలు తెలియకుండా శాసనసభకు వచ్చారా? మాకు సభా మర్యాదలు తెలుసు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లోకి వచ్చారు)

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి. Please withdraw from the Well of the House.

(ఈ సందర్భంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి, ముందు రాష్ట్ర రాజధానిపై చర్చ జరిగిన తరువాతనే ప్రకటన చేయాలని నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: There are two methods. Both the methods will be adopted. Please go back to your seats. You cannot stall the House like this. Please do not stall the House. Please go back to your seats. Please co-operate. చర్చించిన తరువాత ప్రకటన చేయడం, ప్రకటన చేసిన తరువాత చర్చించడం అనేవి రెండు పద్ధతులున్నాయి. అవి తప్పు, పొరపాటు అని చెప్పడానికి వీలులేదు. Kindly go to your seats.

(శ్రీమతి ఆర్.కె.రోజా మాట్లాడుతూ మంత్రిగారు మాట్లాడుతూ శ్రీకృష్ణ కమిటీ రిపోర్టుపై కేబినెట్ మీటింగ్‌లో రాజధాని విషయమై చర్చించామన్నారు. మంత్రి గారికి శివరామకృష్ణన్ కమిటీకి శ్రీకృష్ణ కమిటీకి తేడా తెలియడం లేదని, ఏ కమిటీ దేని కోసం నియమించబడిందో కూడా తెలియడం లేదని అన్నారు.)

For that, he said sorry. సభను స్టాల్ చేస్తే మీకు మాట్లాడడానికి అవకాశాలు రావు. Please go back to your seats. Please resume your seats.

(ఈ సందర్భంగా పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు తిరిగి వారి వారి స్థానాలకు వెళ్లారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (పులివెందుల): అధ్యక్షా, జులై 1, 1953వ తేదీన ఇటువంటి పరిస్థితుల మధ్య రాజధాని ఏర్పాటు నిర్ణయం ఆంధ్రప్రదేశ్ శాసనసభే నిర్ణయించుకోవాలని భారత ప్రభుత్వానికి జులై 1న తెలియజేయాలని శ్రీ నెహ్రూ గారు ప్రకటించారు. ఈ సూచన మేరకు ఐదు రోజులు ఆంధ్ర శాసనమండలిలో వివిధ పార్టీల సభ్యులు సుధీర్ఘ చర్చలు జరిపి, తర్జనభర్జనలు పడి చివరకు ఓటింగ్ జరిపి, ఓటింగ్ తరువాత నిర్ణయం తీసుకున్నారు. దయచేసి అధికారపక్షం దీన్ని గమనించాలి.

(ప్రతిపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ప్రకటనకు ముందు చర్చ జరిగాలి. ఓటింగ్ జరిగిన తరువాత తీర్మానం చేయాలి. చర్చ, ఓటింగ్ లేకుండా ఇష్టం వచ్చినట్లు చేస్తే శాసనసభను ఎందుకు జరిపించాలి? ఎటువంటి పరిస్థితులలోనూ ప్రకటనకు ముందు చర్చ, ఓటింగ్ జరగాలి.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా, సంబంధం లేని విషయాన్ని మాట్లాడుతున్నారు. ఇంకా ప్రకటన చేయలేదు, చర్చ లేదు. మనస్సులో ఏదో ఊహించుకొని శాసనసభ సమయాన్ని వృథా చేయడం భావ్యం కాదు. వారు ఊహించుకున్న వాటికి సమాధానం చెప్పమంటే చెప్పలేం. వారు ఎన్ని గంటలు మాట్లాడుతారో, ఏయే సలహాలు ఇస్తారో, ఇక్కడెక్కడ భూములు కొని రాజధాని పెట్టమంటారో రేపు శాసనసభలో ప్రకటన చేసిన తరు వాత చెప్పమనండి. రేపు ప్రకటన చేసిన తరువాత అన్ని విషయాలు చెపుతాం. సదరు విషయంపై మాట్లాడడానికి ఎంత సమయం కావాలో స్పీకర్ అనుమతి తీసుకొని మాట్లాడండి.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

శ్రీ బొజ్జల గోపాలకృష్ణా రెడ్డి (శ్రీకాళహస్తి): అధ్యక్షా, వారు బిల్లు పెట్టినపుడు మట్లాడమనండి. బిల్లు పెట్టకముందే ఇలా మాట్లాడితే ఎలా? సమాధానం చెప్పకముందే వాకౌట్ చేస్తారు. శాసనసభలో గౌరవంగా మేము ప్రకటన చేస్తామనడం తప్పా?

(ఈ సందర్భంగా పోడియం వద్దనున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు 'సభ్యుల ఏకాభిప్రాయం తీసుకుని, చర్చ, ఓటింగ్ జరపాలి, కొత్త రాజధాని విషయంపై చర్చ, ఓటింగ్ జరపాలి, ప్రకటనకు ముందు చర్చ జరగాలి' అని నినాదాలు చేయసాగారు)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు తీవ్ర అంతరాయం)

...

(వెల్‌లో వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే సభకు అంతరాయం రాజధానిపై చర్చ జరగాలి..... చర్చ మీద ఓటింగ్ జరపాలని నినాదాలు.... )

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు ): స్పీకర్ సర్, గౌరవ ప్రతిపక్ష నాయకులను నేను విజ్ఞప్తి చేసేదేమంటే సభా సాంప్రదాయాల ప్రకారం సభలో వున్న ఆనవాయితీల మేరకు ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానిపై సభకు చర్చించే అధికారముంది. చర్చించే సందర్భంగా వాళ్లకున్న అభిప్రాయాలు, ఆలోచనలు చెప్పమనండి. అందరితో పంచుకోమనండి. దానికెలాంటి అభ్యంతరం లేదు. నేను వారిని కోరేదేమంటే ముఖ్యమంత్రి గారు ఇవ్వాళ ఒక ప్రకటన చేస్తారని ప్రభుత్వం స్పష్టంగా చెప్పింది. ప్రకటన చేసిన తరువాత దానిపై చర్చించమనండి. అసలు ప్రభుత్వం యొక్క ఉద్దేశమేమిటి? ఆలోచన ఏమిటి? శివరామకృష్ణన్ కమిటీ యొక్క నివేదిక వచ్చిన తరువాత ప్రభుత్వం యొక్క ఆలోచన ఏమిటో చెప్పనివ్వండి. ప్రభుత్వం యొక్క ఆలోచన తెలుసుకోకుండా ఇలా చేయడం మంచిది కాదు. ప్రభుత్వం యొక్క ఆలోచన తెలుసుకున్న తరువాత, ముఖ్యమంత్రి గారు స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత దానిపై చర్చించండి. మీకు చర్చ కావాలంటే కచ్చితంగా ప్రభుత్వం వారు సిద్ధంగా వున్నామని చెబుతున్నారు. ముఖ్యమంత్రి గారు ఏమి చెబుతారో వినండి.. రెండోదేమిటంటే..... మీరు ఆల్‌రెడీ రాష్ట్ర విభజనానంతర పరిణామాలపై సభలో ఒక షార్ట్ డిస్కషన్ పెట్టారు. కచ్చితంగా దానిపై ఈ సభ చర్చించాల్సిన అవసరముంది. విభజన మీద, విభజన వల్ల రాష్ట్రంలో జరిగిన దుష్పరిణామాలు, నష్టాల గురించి ఈ సభలో చర్చ జరిగాల్సిన అవసరముంది. రాజధాని లేని దురవస్థలో ఈ రాష్ట్రం ఏర్పడింది. అటువంటి పరిస్థితుల్లో ఈ తెలుగుదేశం పార్టీకి ప్రజలు అధికారమిచ్చారు. ఇది పాపులర్ గవర్నమెంటు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వం. కాబట్టి ప్రభుత్వం యొక్క ఆలోచనలేమిటో చెప్పిన తరువాత దాని మీద చర్చ జరిగితే బాగుంటుంది కాని ప్రభుత్వం తరఫు నుంచి స్టేట్‌మెంటు ఇవ్వకముందే ఏదో రకంగా సభను స్థంభింపచెయ్యాలనే ఆలోచన సరైనది కాదు. మీకు కచ్చితమైన ఆలోచన వుంటే ముఖ్యమంత్రి గారు ప్రభుత్వం తరఫున స్టేట్‌మెంటు ఇచ్చిన అనంతరం మీరు చర్చలో పాల్గొనండి. అప్పుడు మీ ఉద్దేశాలేమిటో చెప్పండి. అంతే కాని ఈ విధంగా సభా సమయాన్ని వృథా చేయవద్దని కోరుతున్నాను.

( వెల్‌లో వున్న వైఎస్సార్సీపీ సభ్యులు రాజధానిపై చర్చ జరిగాలి, రాజధానిపై ఓటింగ్ జరగాలి అంటూ గట్టిగా నినాదాలు చేయసాగారు)

MR.SPEAKER: Please listen to me. That subject is not in today's agenda. Tomorrow it may come in any form. Now, we do not know that. Both

the methods are possible. Number of occasions are there. What I said is correct. But do not stall the House. Please be seated. మూడవదేమిటంటే ఆ సబ్జెక్ట్‌ను ఏ రూపంలో తీసుకురావడమనేది that is the prerogative of the Government నాలుగవదేమిటంటే డిస్కషన్ జరిగిన తరువాత స్టేట్‌మెంట్ వస్తుందా లేక స్టేట్‌మెంట్ వచ్చిన తరువాత డిస్కషన్ జరుగుతుందా అంటే Both the methods are possible. నెక్స్ట్ ఏమిటంటే ఒక వేళ స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత డిస్కషన్ అంటే Number of occasions are there. స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత డిస్కషన్‌లో మంచి సూచనలు, మెరిట్స్ వుంటే స్టేట్‌మెంట్‌లో కంటెట్స్ మార్చుకున్న సందర్భాలు అనేకం వున్నాయి. ఎందుకు ఇట్లా చేస్తున్నారు మీరు? ఎందుకు తొందరపడుతున్నారు? ఎందుకు హౌస్‌ను ఈ విధంగా స్టాల్ చేస్తున్నారు? What I said is correct. Please be seated.

మీరు తొందరపడి ఇలా చేయవద్దు దయచేసి, do not stall the House. Please be seated. (వెల్‌లో వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు) Please listen to me. Number of occasions are there చర్చలో నిజాయితీ వుంటే మెరిట్స్ వుంటే స్టేట్‌మెంట్‌లోని కంటెంట్స్ కూడా డిస్కషన్ తరువాత మార్చుకున్న సందర్భాలున్నాయి. కాబట్టి మీరు అంత ప్రెజుడిస్ కావలసిన అవసరం లేదు. సభను స్టాల్ చేయవలసిన అవసరం లేదు. దయచేసి కూర్చోండి....

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, అనుభవ రాహిత్యానికి ఈ సంఘటనలే ఒక దృష్టాంతం. ప్రతిపక్ష నాయకునికి పార్లమెంటరీ డెమోక్రసీ మీద, విధివిధానాల మీద సరియైన అవగాహన లేకపోవడం వల్ల మూడు రోజులుగా ప్రశాంతంగా నడిచిన హౌస్ మరల ఈ రోజున మామూలే. కుక్కతోక వంకరను ఎవరూ సరిచెయ్యలేరన్నట్లుగా వుంది వైఎస్సార్సీపీ నాయకుని చర్య. ఆ నాయకునికి ముందుగా ట్రెయినింగ్ ఇవ్వాల్సిన అవసరముంది. ఇవ్వాళ రాష్ట్ర రాజధాని గురించి ప్రకటన రాకుండానే వివరణ కోరటం హాస్యాస్పదం. ఎక్కడో పేపర్లో వచ్చిన వార్తలను పట్టుకొని అసెంబ్లీలో చర్చించాలనటం, ఈ రోజున అజెండాలో లేని అంశాలను సభలోకి తీసుకురావడం అసెంబ్లీ రూల్స్‌కి విరుద్ధం. ఇవ్వాళ జగన్మోహన్ రెడ్డి గారు తన ఇష్టారాజ్యంగా హౌస్‌ను నడిపించాలనడం దురదృష్టకరం. ఆయన ముందుగా ఒక వారం రోజుల పాటు పార్లమెంటరీ సాంప్రదాయాల మీద బాగా అవగాహన వున్న వారి వద్ద ట్రెయినింగ్ పొంది వస్తే మంచిది. ఆయనకు దోపిడీ విధానం మీద వున్న అవగాహన అసెంబ్లీ ప్రొసీడింగ్స్ మీద లేదు. ఆయన నేర్చుకోవలసింది చాలా వుంది. రేపు ప్రకటన ఏమొస్తుందో తెలియదు. గొడ్డు వస్తుందో, పిల్ల వస్తుందో తెలియదు కాని వారు ముందుగానే ఇలా మాట్లాడడం చాలా దురదృష్టకరం.

(వెల్‌లో వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే సభకు అంతరాయం కొనసాగింపు.......)

శ్రీ మోదుగుల వేణుగోపాల్ రెడ్డి (గుంటూరు వెస్ట్): అధ్యక్షా, తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారం చేపట్టింది. గౌరవ ప్రతిపక్షసభ్యులకు నేను మనవి చేసేదేమిటంటే, గౌరవ ముఖ్యమంత్రి గారు రేపు సభలో స్టేట్‌మెంట్ ఇచ్చిన తరువాత, ఆ అంశం పైన చర్చించిన తరువాత తుది నిర్ణయం తీసుకోవడానికి అవకాశం ఉంది తప్పితే ఈ రకంగా సభను అడ్డుకునే ప్రయత్నం చేయడం సబబు కాదని నేను హితవు చెబుతున్నాను. ఎందుకంటే వారెక్కడైతే రాష్ట్ర రాజధాని కావాలనుకుంటున్నారో అందుకు సంబంధించిన కసరత్తును శివరామకృష్ణన్ కమిటీ చేసి నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. కాబట్టి గౌరవ ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాల్లో కూర్చొని సభ సజావుగా జరగడానికిగాను చైర్‌కు సహకరించవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(ప్రతిపక్షసభ్యుల చేత సభకు అంతరాయం)

MR.SPEAKER: The House is adjourned for Ten minutes.

(**The House then adjourned for Ten Minutes at 10-56 a.m.)**

* * *

**(The House re-assembled at 11.55 A.M with Hon'ble Speaker was in the Chair.)**

MR. SPEAKER: Here are some announcements.

(At this juncture, the Members belonging to YSRCP rushed towards the Podium and began raising slogan: "We want discussion on Capital")

MR. SPEAKER: I have announcements to make.

**ANNOUNCEMENT-1**

MR. SPEAKER: I am to announce to the House that in accordance with the regulations made by me for the conduct of Elections according to the principle of Proportional Representation by means of a Single Transferable Vote, I fix the following programme of dates for the elections of the Committee on Public Accounts,, Committee on Estimates and the Committee on Public Undertakings, for the year 2014-2015.

| | |
|---|---|
| Last date for filing of Nominations (Wednesday) | : Up to 3.00 P.M on 03.09.2014 |

Date of Scrutiny of
Nominations (Thursday) : At 11.00 A.M on 04.09.2014

Last date for withdrawal of
Candidatures(Friday) : Up to 3.00 P.M on 05.09.2014

Date on which a poll shall,
If necessary, be held (Saturday) : Between 9 A.M and 2 P.M on 06.09.2014

**ANNOUNCEMENT-2**

MR. SPEAKER: I am to further announce to the House that in accordance with the regulations made by me for the conduct of Elections according to the principle of proportional representation by means of single transferable vote, I fix the following programme of dates for the election to the Zonal Railway Users' Consultative Committee, Secunderabad of South Central Railway for the year 2014-2016.

Last date for filing of
Nominations (Wednesday) : Up to 3.00 P.M on 03.09.2014

Date of Scrutiny of
Nominations (Thursday) : At 11.00 A.M on 04.09.2014

Last date of withdrawal of
Candidatures (Friday) : Up to 3.00 P.M on 05.09.2014

Date on which a poll shall,
if necessary, be held : Between 9 A.M and 2 P.M on 06.09.2014
(Saturday)

**ANNOUNCEMENT-3**

MR. SPEAKER: I am to further announce to the House that as per Rule-364 of Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly the Members have to declare their assets and liabilities to the Hon'ble Speaker within 30 days from taking Oath, and thereafter shall declare only whenever there is a change in his or her assets and liabilities, before 31st of next July.

The Members who have not declared their assets and liabilities so far are requested to declare the same immediately.

## DEMANDS FOR GRANTS

**1) SRI K. ATCHANNAIDU (TEKKALI): (ON BEHALF OF DEPUTY CHIEF MINISTER IN-CHARGE OF REVENUE, STAMPS AND REGISTRATION) Sir, I beg to move:**

> **"That the Government be granted a sum not exceeding Rs. 1596,45,44,000/- under Demand No. V (5) – Revenue, Registration and Relief."**

**2) SRI K. RAVINDRA (MACHILIPATNAM): (MINISTER FOR BC WELFARE AND EMPOWERMENT, HANDLOOMS AND EXCISE) Sir, I beg to move:**

> **"That the Government be granted a sum not exceeding Rs. 262,36,25,000/- under Demand No. VI (6) – Excise Administration."**

**3) SRI K. ATCHANNAIDU (TEKKALI): (ON BEHALF OF MINISTER FOR FINANCE AND PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS)**

**Sir, I beg to move:**

> **"That the Government be granted a sum not exceeding Rs. 324,02,74,000/- under Demand No.VII (7) – Commercial Taxes Administration."**

**4) SRI SIDDA RAGHAVA RAO (DARSI): (MINISTER FOR TRANSPORT, ROADS AND BUILDINGS) Sir, I beg to move:**

> **"That the Government be granted a sum not exceeding Rs. 116,85,12,000/- under Demand No. VIII (8) – Transport Administration."**

**5) SRI P. NARAYANA: (ON BEHALF OF DEPUTY CHIEF MINISTER IN CHARGE OF HOME AND DISASTER MANAGEMENT) Sir, I beg to move"**

**"That the Government be granted a sum not exceeding Rs. 3738,67,00,000/- under Demand No. X (10) – Home Administration."**

**MR. SPEAKER: Demands moved.**

(At this stage, the Hon'ble Members of YSR CP standing near the Podium of the Hon'ble Speaker were repeatedly raising the slogan of "We want discussion on Capital" )

MR. SPEAKER: Please be seated. Co-operate. Please be seated. Please be seated. Palle Raghunatha Reddy garu.

(వెల్ మరియు పోడియం వద్ద ఉన్న వైఎస్ఆర్‌సీపీ సభ్యులు "రాజధానిపై ఏకాభిప్రాయం రావాలి – రాజధానిపై చర్చ జరగాలి" అని నినాదాలు చేయసాగారు)

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి (పుట్టపర్తి): అధ్యక్షా, రాజధాని గురించి మాట్లాడే నైతిక విలువ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారికి గానీ, ఆ పార్టీకి గానీ లేదు. కారణమేమంటే ఈ రాష్ట్రం విడిపోవాలని కోరుకున్న మొట్టమొదటి వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు. కేంద్ర ప్రభుత్వానికి కూడా ఆరోజున ఆర్టికల్ 3 ప్రకారం ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని విడగొట్టవచ్చో చెప్పిన వ్యక్తి. ఆయన ఈ రాష్ట్ర అభివృద్ధి గురించి ఎప్పుడూ మాట్లాడలేదు. అంతేకాకుండా ఈ మధ్య కాలంలో పోలవరం ముంపు గ్రామాల అంశం వచ్చినప్పుడు తెలంగాణ ప్రభుత్వం రాద్ధాంతం చేస్తుంటే కనీసం పెదవి కూడా విప్పి మాట్లాడలేదు. ఈ ప్రజల పట్ల ఆయనకు ఏ మాత్రం ఆసక్తి లేదు. 371.డి.కి సంబంధించి విద్యార్థుల స్కాలర్‌షిప్పుల మీద రాద్ధాంతం జరుగుతుంటే ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అదే విధంగా గవర్నర్ గారికి శాంతి భద్రతలను అప్పజెప్పాలనే అంశానికి సంబంధించి కూడా ఏరోజూ మాట్లాడలేదు. ఆచార్య ఎన్‌జి రంగా విశ్వ విద్యాలయం పేరు మార్చి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టినప్పుడు కూడా జగన్మోహన్ రెడ్డి గారు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. ఈ రాష్ట్రానికి ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడు గానీ కష్టమొచ్చినప్పుడు గానీ, నష్టము వచ్చినప్పుడు గానీ, బాధ వచ్చినప్పుడు గానీ, సమస్య వచ్చినప్పుడు గానీ ఆయన స్పందించలేదు. ఈరోజున కావాలని ప్రాంతీయతత్వం రెచ్చగొట్టాలనే ఉద్దేశంతో ఏ జిల్లాకు వెళ్లినప్పుడు ఆ జిల్లా గురించి అక్కడ రాజధాని రావాలని మాట్లాడుతున్నారు. ఇప్పటికే రాష్ట్రం విడిపోయి ఇబ్బంది పడుతున్నాం. అందరం ఒకే మాట, ఒకే బాట మీద నిలిచి ఈ రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని నిర్ణయించాలి. ముఖ్యమంత్రి గారు రేపు స్టేట్‌మెంటు ఇస్తామని చెప్పారు. స్టేట్‌మెంటు ఇచ్చిన తరువాత మాట్లాడమనండి. డిమాండ్స్ మీద చర్చ జరగాలి. చాలా సమస్యల మీద మాట్లాడాల్సిన అవసరం ఉంది. త్రాగునీటి సమస్య, కరువు ఈ విధంగా ప్రజలకు సంబంధించిన సమస్యలు చాలా ఉన్నాయి. వాటిని వదిలిపెట్టి కావాలని విలువైన సభా సమయాన్ని వృధా చేయడం కరెక్టు పద్ధతి కాదు. ఈ రాష్ట్ర ప్రజలకు ఖచ్చితంగా తెలుసు.

చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే ఈ రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తారని నమ్మకం, విశ్వాసం ఉంచి గెలిపించారు. కాబట్టి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఏది అవసరమో, ఏ ప్రాంతంలో రాజధాని చేయాలో తెలుసు. వాళ్ల దగ్గర పాఠాలు నేర్చుకోవలసిన అవసరం లేదు. అనవసరంగా ఈ విధంగా రాద్ధాంతం చేస్తూ ప్రాంతీయతత్వాన్ని రెచ్చగొట్టడం కరెక్ట్ కాదు. ప్రజలకు ఆమోదయోగ్యమైన నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకుంటుందన్న విశ్వాసం ప్రజలకు ఉంది కాబట్టి దయచేసి సభ యొక్క విలువైన సమయం వృథా కాకుండా డిమాండ్స్ మీద చర్చ జరగాలని కోరుకుంటున్నాను.

("రాజధాని మీద చర్చ జరగాలి, చర్చ జరిగాకే ప్రకటన చేయాలి" అని వైఎస్ఆర్‌సీపీ సభ్యులు నినాదాలు చేయసాగారు – సభకు అంతరాయం)

MR. SPEAKER: Please go back to your seats. Please do not stall the House. Kindly withdraw from the Well of the House.

శ్రీ కాల్వ శ్రీనివాసులు (రాయదుర్గం): స్పీకర్ సార్, ఈరోజు సభా కార్యకలాపాలకు అంతరాయం కలిగిస్తున్న వైఎస్ఆర్‌సీపీ పార్టీకి ఒక్కటే డిమాండ్ చేస్తున్నాను. ఇంత వరకూ ఎక్కడ రాజధాని చేయాలి, చిన్న రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి అనే అంశాల్లో ఏ మాత్రం స్పష్టత లేని పార్టీ వైఎస్ఆర్‌సీపీ పార్టీ. మేము జగన్మోహన్ రెడ్డి గారిని డిమాండ్ చేస్తున్నాము. మీకు ధైర్యముంటే రాజధాని విషయంలో మీ పార్టీ విధానమేంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేస్తున్నాను. ప్రతిపక్ష పార్టీ వ్యవహారాన్ని నేను మొదటి నుంచి గమనిస్తున్నాను. మొన్న శాంతి భద్రతల సమస్యను తీసుకుని వచ్చి రాష్ట్రానికి పెట్టుబడులు రానీయకుండా కుట్రతో అడ్డుకోవాలని వైఎస్ఆర్‌సీపీ పార్టీ ప్రయత్నించింది. ఈరోజు విభజన బిల్లు మీద కేంద్ర ప్రభుత్వం అందించాల్సిన అదనపు సహాయం మీద మాట్లాడాల్సిన తరుణంలో, మరలా కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని అడ్డుకోవడానికి జరుగుతున్న కుట్రలో భాగంగా సభా కలాపాలను అడ్డుకుంటున్నట్లు కనిపిస్తున్నది గానీ వీళ్ల ఉద్దేశాలు మంచివి కావు. దురుద్దేశాలను మనస్సులో పెట్టుకుని ప్రాంతీయ విభేధాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వైఎస్ఆర్‌సీపీ పార్టీ వ్యవహారాలను ఈ రాష్ట్ర ప్రజానీకం గమనిస్తున్నది. ఈ రాష్ట్రం ఒక సమర్ధవంతమైన నాయకుడి చేతిలో ఉంది. అందరికీ అందుబాటైన ప్రదేశంలో రాజధానిని పెట్టి ఈ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిర్దుష్ట రూపకల్పన చేసి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలనేది చంద్రబాబు నాయుడు గారి ధ్యేయం. దానికి సహకరించాల్సింది పోయి ఈరోజు కుట్రతో, దురుద్దేశాలతో, రాజకీయ ప్రయోజనాలతో సభా కార్యకలాపాలను అడ్డుకోవాలని చూస్తున్న వైఎస్ఆర్‌సీపీ విధానాలను మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇప్పటికైనా వాస్తవంలోకి వచ్చి మీరు సభా కార్యకలాపాలకు సహకరించమని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. జగన్మోహన్ రెడ్డి గారి తండ్రి గారు రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇడుపాలపాయలో ట్రిపుల్ ఐటీ

పెట్టుకున్నారు. అదేవిధంగా రాజధాని కూడా ఇడుపులపాయలో పెట్టమంటారా, మీ విధానమేంటో స్పష్టం చేయమని అడుగుతున్నాం. మీ పార్టీ విధానం చెప్పకుండా, ఒక పద్ధతి లేకుండా సభా కార్యకలాపాలను అడ్డుకోవడం ఎంత వరకు సమంజసమని నేను ప్రశ్నిస్తున్నాను. ఈ ప్రకారంగా సభా కార్యకలాపాలను అడ్డుకోవడం ద్వారా ఏమి సాధించాలని మీరనుకుంటున్నారో ప్రజలకు స్పష్టం చేయాలని నేను అడుగుతున్నాను. ఇడుపులపాయలో పెట్టిన ట్రిపుల్ ఐటీ ఏ ప్రకారంగా ఉందో ఒక్కసారి సమీక్ష చేసుకోవాలని అడుగుతున్నాను.

MR. SPEAKER: Important subjects like Irrigation, Agriculture to be discussed. Please co-operate. Go back to your seats.

(నినాదాల కొనసాగింపు – అంతరాయం)

శ్రీ దేవినేని ఉమా మహేశ్వరరావు (మైలవరం): అధ్యక్షా, జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలకు ముందు తమ ప్రభుత్వం వస్తుంది, ఇడుపులపాయ ఎస్టేట్‌లో రాజధాని పెట్టుకోవాలని ఎన్నో కలలు గన్నారు. జిల్లాల్లో ఎక్కడబడితే అక్కడ ఇష్టారాజ్యంగా భూముల కొనుగోలు చేసి ఇవేళ ప్రాంతీయతత్వాలు రెచ్చగొట్టాలి, ప్రజల్లో విద్వేషాలు రెచ్చగొట్టాలని ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారు. బాధ్యతారాహిత్యంగా ప్రవరిస్తున్నారు.

(ఈ సంద్భంలో వైకాపా సభ్యులు శ్రీమతి ఆర్.కె.రోజా (నగరి), శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి (రాయచోటి) లతోబాటు మరి కొంత మంది వైసీపీ సభ్యులు ట్రెజరీ బెంచెస్ వైపు వెళ్లి సభకు అంతరాయం కల్గించసాగారు)

అధ్యక్షా, గౌరవ సభ్యురాలు రోజా గారు కెమెరాలకు అడ్డంగా ఈ విధంగా పేపర్లు అడ్డు పెట్టడమనేది సభా సంప్రదాయాలకు విరుద్ధం. జగన్మోహన్ రెడ్డి గారు ప్రవర్తిస్తున్న తీరు చూస్తుంటే సభా సాంప్రదాయాలను ఉల్లంఘించి, సభా సాంప్రదాయాలను గౌరవించకుండా బాధ్యతారాహిత్యంగా సభలో ప్రవర్తిస్తున్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇవేళ ప్రజలు తెలుగుదేశం పార్టీకి అధికారం ఇచ్చారు. కేంద్రంలో బీజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం ప్రజా ఆమోదంతో రాష్ట్ర రాజధానికి సంబంధించి స్పష్టంగా ఒక నిర్ణయం తీసుకుంటారు. రేపు శాసన సభలో సభ్యుల ఆమోదంతో రాజధానిని కూడా ప్రకటిస్తారు. తప్పకుండా ప్రజా ప్రభుత్వం, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం.....

(ఈ సందర్భంలో ట్రెజరీ బెంచెస్ దగ్గర వైకాపా సభ్యుల తీరుకు నిరసనగా కొంత మంది అధికార పక్ష సభ్యులు అభ్యంతరం తెలియచేస్తూ తమ స్థానాల నుంచి ముందుకు వచ్చారు –

సభకు తీవ్ర అంతరాయం)

MR. SPEAKER: The House stands adjourned to meet again at at 9.00AM tomorrow.

**(The House then adjourned at 12.09 PM to meet again at 9.00 AM on Thursday, the 04th of September 2014)**